జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 14 సంచిక 326 విశాఖపట్నం | బుధవారం 11 ఆగష్టు 2021 | 8 పేజీలు | వెల : 5.00


# ప్రతి చేనేత కుటుంబానికి అండగా ఉంటా

## వైఎస్సార్ నేతన్న నేస్తం లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసిన సీఎం జగన్




అమరావతి,ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా కష్టకాలంలోనూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వరుసగా మూడో ఏడాది 'వైఎస్సార్ నేతన్న నేస్తం' అమలు చేసింది. 'వైఎస్సార్ నేతన్న నేస్తం' కింద అర్హులైన 80,032 మంది నేతన్నలకు రూ.192.08 కోట్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం తన క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో కంప్యూటర్ బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ, మరో మంచి కార్యక్రమానికి నాంది పలికామని, 'వైఎస్ఆర్ నేతన్న నేస్తం' ద్వారా 80వేల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. తన పాదయాత్రలో చేనేతల కష్టాలు చూశానని, ఇచ్చిన మాట ప్రకారం చేనేతలకు ఆర్థిక సాయం చేస్తున్నామని సీఎం అన్నారు. "వరుసగా మూడో ఏడాది నేతన్న నేస్తం ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నాం.మూడో విడత కింద రూ.192.08 కోట్లు జమ చేస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా చేనేతలకు ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఒక్కో చేనేత కుటుంబానికి రూ.24వేల చొప్పున సాయం చేస్తున్నాం. భవిష్యత్‌లో కూడా ప్రతి చేనేత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అవినీతి, వివక్షకు తావులేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే నగదు జమ చేస్తున్నాం. అర్హత ఉండి జాబితాలో పేర్లు లేని వారు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆప్కో ద్వారా ఈ-మార్కెటింగ్ తీసుకొచ్చామని సీఎం జగన్ అన్నారు.మగ్గం కలిగిన, అర్హులైన ప్రతి చేనేత కుటుంబానికి ఏటా రూ.24,000 చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం చేసింది. ఐదేళ్లలో ప్రతి లబ్ధిదారుడికి రూ.1,20,000 చొప్పున ఆర్థిక సాయం అందనుంది. ఇప్పటికే 2 విడతల్లో సాయం అందగా తాజాగా మూడో విడత సాయాన్ని అందచేయడం ద్వారా అర్హులైన ప్రతి నేతన్నకు రూ.72,000 చొప్పున ప్రయోజనం చేకూరనుంది. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో నేతన్నలకు ప్రభుత్వం రూ.383.99 కోట్లు అందచేసింది. మంగళవారం మూడో విడత కింద ఇచ్చిన రూ.192.08 కోట్లతో కలిపితే నేతన్నలకు రూ.576.07 కోట్ల సాయం అందించినట్లయింది.



## 16 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం

### 95శాతం మంది టీచర్లకు వ్యాక్సినేషన్ పూర్తి: ఆదిమూలపు

అమరావతి, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: ఈనెల 16 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం అవుతాయని మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. కోవిడ్ నిబంధనలు పాటించేలా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం అన్నారు. 95శాతం మంది ఉపాధ్యాయులకు వ్యాక్సినేషన్ పూర్తయ్యిందని తెలిపారు. మిగిలిన వారికి కూడా త్వరితగతిన టీకాలు వేయాలని ఆదేశించామని మంత్రి సురేష్ తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ తీరుపై హైకోర్టు సీరియస్




అమరావతి,ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీరియస్ అయింది. ఉపాధి హామీ నిధుల చెల్లింపుల అంశంపై మంగళవారం ఏపీ హైకోర్టు విచారణ చేపట్టింది. 2014 నుంచి 2019 వరకు చెల్లింపులకు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాలని గతంలో కేంద్రానికి హైకోర్టు ఆదేశించింది. ఈ క్రమంలో కేంద్రం ఇప్పటివరకు అఫిడవిట్ దాఖలు చేయకపోవడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.వారంరోజుల్లో కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈనెల 17లోపు పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. అఫిడవిట్ దాఖలు చేయకపోతే బాధ్యులకు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తామని హైకోర్టు హెచ్చరించింది.

## ఏపీ కాంగ్రెస్‌పై రాహుల్ గాంధీ దృష్టి



ఢిల్లీ,ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీ కాంగ్రెస్‌పై రాహుల్ గాంధీ దృష్టిసారించారు. ఇప్పటికే పంజాబ్, తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్ర, అస్సాం,కేరళ సహా పలు రాష్ట్రాలకు కొత్త పీసీసీ అధ్యక్షులను కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. రేపు ఏపీకి సంబంధించిన ముఖ్య కాంగ్రెస్ నేతలతో సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నారు. కేవీపీ, మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి, పల్లంరాజుతో విడివిడిగా రాహుల్ గాంధీ భేటీకానున్నారు. పార్టీలోని దళిత నేతలు హర్షకుమార్, చింతమోహన్, జేడీ శీలంతో ఇప్పటికే రాహుల్ చర్చించారు.




## దేశంలో బిలియనీర్ల సంఖ్య తగ్గింది: నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: 2019 నుంచి 2021 మధ్యకాలంలో భారత బిలియనీర్ల సంఖ్య తగ్గిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా పార్లమెంట్‌కు తెలిపారు.

(మిగతా 2లో..)

## పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యుడిగా ఎంపీ విజయసాయిరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



ఢిల్లీ,ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యుడిగా వైఎస్సార్‌సీపీ ఎంపీ వి. విజయసాయిరెడ్డి మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. విజయసాయిరెడ్డితో పాటు మరో సభ్యుడిగా బీజేపీ ఎంపీ సుధాంశు త్రివేది ఎన్నికయ్యారు. ఈ మేరకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ దేశ్‌దీపక్ శర్మ.. పార్లమెంట్ బులిటెన్ విడుదల చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ కేంద్ర ప్రభుత్వ ఖాతాలను పరిశీలించనుంది.

# జనాభా లెక్కల డిజిటలైజేషన్ : కేంద్రం



న్యూఢిల్లీ,ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: ఈసారి జనాభా లెక్కలకు ఓ ప్రత్యేకత రాబోతోంది. డిజిటలైజ్ అయ్యే తొలి జనాభా లెక్కలు కాబోతున్నాయి. దీనిలో సెల్ఫ్ ఎన్యూమరేషన్ అవకాశం కూడా ఉంటుంది. ఓ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ప్రభుత్వం మంగళవారం లోక్‌సభకు ఈ వివరాలను తెలిపింది. 2021 జనాభా లెక్కల సేకరణ గతంతో పోల్చుకుంటే భిన్నంగా ఉంటుందా? ఏమైనా మార్పులు ఉంటాయా? ఏదైనా అదనపు సమాచారం అవసరమవుతుందా? అని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం లిఖితపూర్వకంగా సమాధానం చెప్పింది. సమాచార సేకరణ కోసం మొబైల్ యాప్‌ను రూపొందించినట్లు తెలిపింది. జన గణనకు సంబంధించిన వివిధ అంశాల నిర్వహణ, పర్యవేక్షణల కోసం సెన్సస్ పోర్టల్‌ను అభివృద్ధిపరచినట్లు పేర్కొంది. ఈ పోర్టల్‌లో లాగిన్ అవాలంటే వ్యక్తుల మొబైల్ ఫోన్ నంబర్లు, ఇతర వివరాలు అవసరమని తెలిపింది. సెల్ఫ్ ఎన్యూమరేషన్ కోసం వ్యక్తులు కొన్ని వివరాలను సమర్పించవలసి ఉంటుందని పేర్కొంది. దరఖాస్తులోని ఖాళీలలో ఈ వివరాలను నింపవలసి ఉంటుందని, ప్రతిదానికి సంబంధిత కోడ్ ఉంటుందని పేర్కొంది. సెల్ఫ్ ఎన్యూమరేషన్ తర్వాత ఆ వ్యక్తి ఇచ్చిన రిజిస్టర్డ్ మొబైల్ నంబరుకు ఐడెంటిఫికేషన్ నంబరును పంపుతామని పేర్కొంది. ఈ సమాచారాన్ని అధికారులు సమన్వయపరిచేందుకు ఈ ఐడెంటిఫికేషన్ నంబరును తెలియజేయాలని చెప్పింది. ఈ సమాచారాన్ని జాతీయ పౌరుల జాబితా (ఎన్ఆర్‌సీ) వంటి ఇతర డేటాబేస్‌లను తయారు చేయడానికి ఉపయోగించబోమని వివరించింది. జనాభా లెక్కల సేకరణ చట్టం, 1948 ప్రకారం సేకరిస్తున్న ఈ సమాచారాన్ని బహిరంగంగా వెల్లడించేది లేదని పేర్కొంది. కులాలవారీగా సమాచారాన్ని ఈ దశలో వెల్లడించే ప్రతిపాదన లేదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ చెప్పారు.

## హిందీలోకి సాంకేతిక, ఫార్మాస్యూటికల్ విద్య అనువాదం: అమిత్‌షా




న్యూఢిల్లీ,ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: దేశ అధికార భాష హిందీకి ప్రధాని నరేంద్ర మోదీ తగిన గౌరవం కల్పిస్తున్నారని, వివిధ కార్యక్రమాల్లోనే కాకుండా అంతర్జాతీయ వేదికలపైనా హిందీలో ప్రసంగిస్తూ అధికార భాష ఔన్నత్యాన్ని చాటుతున్నారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. ప్రధాని మోదీ సారథ్యంలో సాంకేతిక విద్య, ఫార్మాస్యూటికల్ విద్యకు చెందిన పాఠ్యాంశాలను అధికార భాషలోకి అనువదించే కార్యక్రమం ప్రారంభమైనట్టు ప్రకటించారు. అధికార భాషపై పార్లమెంటరీ కమిటీ 37వ సమావేశంలో ఆయన ఈ ప్రకటన చేశారు.అధికార భాషా చట్టం-1963 కింద చట్టం అమల్లోకి వచ్చిన పదేళ్ల తర్వాత కమిటీ ఏర్పాటు చేయాలని సెక్షన్ 3 పేర్కొంటోంది. 1976లో చట్టంలోని సెక్షన్ 4 కింద కమిటీ ఏర్పడింది. కమిటీలో 30 మంది పార్లమెంటు సభ్యులుంటారు.

## స్టడీ వీసాలతో ఉగ్రవాదంలోకి యువత : డీజీపీ



శ్రీనగర్,ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: పాకిస్థాన్ వెళ్ళేందుకు వీసాల మంజూరుకు నిబంధనలను కఠినతరం చేయవలసిన అవసరం ఉందని జమ్మూ-కశ్మీరు డీజీపీ దిల్‌బాగ్ సింగ్ అన్నారు. విద్యాభ్యాసం, ఇతర అవసరాల కోసం పాకిస్థాన్ వెళ్లడానికి వీసాలు తీసుకున్నవారిలో చాలా మంది ఆ దేశంలో ఉగ్రవాదంలో చేరుతున్నారన్నారు. దిల్‌బాగ్ సింగ్ మంగళవారం మీడియాతో మాట్లాడుతూ, పాకిస్థాన్ వెళ్ళడానికి స్టడీ, ఇతర వీసాల కోసం సెక్యూరిటీ క్లియరెన్స్ ప్రాసెస్‌ను కట్టుదిట్టం చేయవలసిన అవసరం ఉందన్నారు. పాకిస్థాన్ వెళ్ళి, ఉగ్రవాదంలో చేరిన 57 కేసుల గురించి తమకు తెలుసునని చెప్పారు. 2017, 2018లలో చాలా మంది యువత పాకిస్థాన్ వెళ్లారని తెలిపారు. వారిలో చాలా మందికి ఉగ్రవాద కార్యకలాపాలతో సంబంధాలు ఉన్నాయన్నారు. తమ దృష్టికి 57 కేసులు వచ్చాయని చెప్పారు. ఇటువంటి ఉగ్రవాదుల్లో 17 మంది నియంత్రణ రేఖ వెంబడి భారత దేశంలో చొరబడేందుకు ప్రయత్నించగా, వారిని మట్టుబెట్టినట్లు తెలిపారు. 13 మంది క్రియాశీలంగా ఉన్నారని చెప్పారు. 17 మంది ఇంకా తిరిగి రాలేదన్నారు. దోడాలో ఉగ్రవాదంలో చేరిన ముగ్గుర్ని వెంటనే పట్టుకున్నామని చెప్పారు. ఉగ్రవాదులతో సంబంధంగల మరొకరి కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్
BUSSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్



## చలసాని నిత్య కృషీవలుడు: చిట్టూర్పు పాల సొసైటీ అధ్యక్షులు శివకుటుంభరావు

ఘంటశాల, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: విజయ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని నిత్యకృషీవలుడునీ చిట్టూర్పు పాల సొసైటీ అధ్యక్షులు దాసరి శివకుటుంబరావు పేర్కొన్నారు. మండల పరిదిలోని చిట్టూర్పు పాలసొసైటీలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శివకుటుంబరావు మాట్లాడుతూ విజయ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు పార్టీలకు అతీతంగా పనిచేస్తూ నిత్య కృషీవలుడుగా మంచి పేరుతెచ్చుకున్నారన్నారు. అలాగే చలసాని చైర్మన్ కాకముందు సంస్థ వార్షిక ఆదాయం రూ. 600 కోట్లు ఉంటే 2 సంవత్సరాల్లో రూ. 915 కోట్లు వార్షిక ఆదాయాన్ని పెంచిన ఘనత చలసానిదన్నారు. మునుపెన్నడూ లేని విధంగా పాడి రైతు కుటుంభాలలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ శుభ, అశుభ కార్యక్రమాల్లో నేనున్నాననీ భరోసా ఇచ్చాడన్నారు. కరోనా కష్ట సమయంలోనూ పాల ఉత్పత్తులు సరిగా లేకున్నా పాడి రైతులకు 2 సం॥లో రూ. 14.00 లకు పెంచి, 15 శాతం తగ్గకుండా సంవత్సరానికి 3 సార్లు బోనస్ అందించిన ఘనత చలసానిదన్నారు. సంవత్సరానికి రెండుమార్లు జనరల్‌బాడీ సమావేశం ఏర్పాటు చేసి అధ్యక్షులు సలహాలు, సంప్రదింపులు తీసుకుని వారి సలహాలతోనే ముందుకు సాగుతారన్నారు. రాజకీయాలకు అతీతంగా సమిష్టి కృషితో పనిచేస్తున్న చైర్మన్ చలసాని ఆంజనేయులకు మేము ఉన్నామనీ సంఘఅధ్యక్షులు శివకుటుంబరావు అన్ని గ్రామాల అధ్యక్షులు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల పాలసొసైటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## "నేతన్న నేస్తం" తో చేనేతలకు ఎంతో మేలు -వై.సి.పి. మండల కన్వీనర్ వెంకట్రావ్



ఘంటశాల,ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: నేతన్న నేస్తం చేనేత కార్మికులకు ఎంతో మేలనీ వై.సి.పి. మండల కన్వీనర్ వేమూరి వెంకట్రావ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిదిలోని జ్ఞానోదయ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్ పర్సన్ నందం ధనలక్ష్మీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహనరెడ్డి చిత్రపటానికి మండల కన్వీనర్ వెంకట్రావ్ పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సంకల్ప యాత్ర చేస్తూ చేనేత కార్మికుల కష్టాలను స్వయంగా చూసి వారికి ఆనాడు ఇచ్చిన మాటకు కట్టుబడి, మాట తప్పకుండా, ఎన్ని కష్టాలు ఎదురైనా నేతన్నలకు మూడో సారి ఈ డబ్బులు జమ చేయటం ఎంతో అభినందనీయమనీ అన్నారు. ఆయనతో పాటు విశ్రాంత ఉపాధ్యాయులు పోతన వెంకటేశ్వరరావు, జానం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హిందీలోకి సాంకేతిక, ఫార్మాస్యూటికల్ విద్య అనువాదం: అమిత్‌షా

(మొదటి పేజీ తరువాయి)

వీరిలో 20 మంది లోక్‌సభకు చెందిన వారు కాగా, 10 మంది రాజ్యసభకు చెందిన వారు. ప్రభుత్వ అధికార కార్యక్రమాల్లో హిందీ భాష వినియోగంపై ప్రగతిని ఈ కమిటీ సమీక్షించాల్సి ఉంటుంది. అధికార భాషా విధానం, రాజ్యాంగ నిబంధనలు, తీర్మానాలు, నిబంధనలు, రాష్ట్రపతి ఉత్తర్వులకు సంబంధించిన వివరాలను యూజర్లు తెలుసుకునే వీలుంటుంది.

## దేశంలో బిలియనీర్ల సంఖ్య తగ్గింది: నిర్మలా సీతారామన్

(మొదటి పేజీ తరువాయి)

2019-20 ఆర్థిక సంవత్సరంలో దేశంలో కుబేరుల సంఖ్య 141గా ఉండేదని, 2020-21 నాటికి వీరి సంఖ్య 136కు చేరుకుందని మంత్రి పేర్కొన్నారు. ఆదాయపు పన్ను రిటర్నుల్లో వారు ప్రస్తావించిన స్థూల ఆదాయం ఆధారంగా ఈ అంచనాకు వచ్చామన్నారు. "వెల్త్ ట్యాక్స్ రద్దయిన కారణంగా కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డ్(సీబీడీటీ) వద్ద వ్యక్తుల సంపదపై పూర్తి వివరాలు అందుబాటులో లేవు. సీబీడీటీ ప్రకారం.. బిలియనీర్ పదాన్ని చట్టాల్లో గానీ, ప్రభుత్వ మార్గదర్శకాల్లోగానీ ఎక్కడా నిర్వచించలేదు." అని మంత్రి పేర్కొన్నారు.

## రూ.10 కోట్ల భూకుంభకోణం.. జనసేన నాయకుడి అరెస్ట్

గుంటూరు: పెదకాకాని మండలం అగంతవరప్పాడులో 10 కోట్ల రూపాయల విలువైన భూ కుంభకోణం కేసులో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మిశెట్టివాసు సహా ఏడుగురిని మంగళవారం గుంటూరు పోలీసులు అరెస్ట్ చేశారు. నకిలీ డాక్యుమెంట్లతో రూ.కోట్ల విలువైన భూములు కొట్టేసేందుకు నిందితులు ప్లాన్ చేశారు. అయితే బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు జనసేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసుతో సహా మరో కొందరిని అదుపులోకి తీసుకుని విచారించారు. అనంతరం మంగళవారం వారిని అరెస్ట్ చేశారు. అగతవరప్పాడుకు చెందిన కె. నారాయణమ్మ తన 1.42 ఎకరాల భూమిని తన మరణానంతరం మేనల్లుడు ఒడ్డెంగుంట శివసాగర్, అతని భార్య పద్మజకు దక్కేలా వీలునామా రాశారు. 2012లో నారాయణమ్మ చనిపోగా, శివసాగర్ కూడా కొద్దికాలానికి మరణించాడు. ఇదే అదునుగా భూమిని కాజేసేందుకు యేమినేడి అమ్మయ్య, రియల్ ఎస్టేట్ వ్యాపారి రాధికారెడ్డి, రామనుజం కలిసి ఓ మీడియా ప్రతినిధి ద్వారా రూ.10 కోట్ల విలువైన భూమిని రూ.3 కోట్లకు గుత్తా సుమన్‌కు అమ్మేందుకు కుంచనపల్లి మాజీ సర్పంచి బడుగు శ్రీనివాసరావు పేరిట నకిలీ వీలునామా చేయించారు. లింక్ డాక్యుమెంట్ల కోసం మరో ఇద్దరి పేరిట మార్చారు. జనసేన నాయకుడు అమ్మిశెట్టి వాసు, బొబ్బా వెంకటేశ్వరరావు, కోమలి, రాఘవ పాత్ర ఉన్నట్టు తెలడంతో వారిని అరెస్ట్ చేశారు.

# గ్రామ/వార్డు సచివాలయాల వ్యవస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### గుడ్ మార్నింగ్ విజయవాడ సెంట్రల్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా సమస్యల సత్వర పరిష్కార కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వార్డు సచివాలయాల వ్యవస్థ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మల్లాది విష్ణు అన్నారు. గుడ్ మార్నింగ్ విజయవాడ సెంట్రల్ కార్యక్రమంలో భాగంగా 30 వ డివిజన్ లోని రామకృష్ణపురంలో డివిజన్ కార్పొరేటర్ జానారెడ్డి తో కలిసి విస్తృతంగా పర్యటించారు. స్థానిక సమస్యల పరిష్కారంలో అన్ని శాఖల సమన్వయం అత్యంత ప్రధానమని ఈ సందర్భంగా అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. బుడమేరు వంతెన కింద పేరుకున్న చెత్తను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. లేకుంటే దోమలు పెరిగి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముందని హెచ్చరించారు. కోడూరు వారి వీధి చివరన పైపులైన్ నుంచి నీరు వృధాగా పోతుండటంపై గౌరవ శాసనసభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే మరమ్మతులు నిర్వహించాలని సూచించారు. అనంతరం గ్రంథాలయాన్ని సందర్శించిన ఆయన అక్కడి సదుపాయాలపై పాఠకులను ఆరా తీశారు. దిశ యాప్ పై అవగాహన కల్పించాలని రఘునాథరావు కాలనీకి చెందిన మల్లేశ్వరి అనే మహిళ కోరగా.. గౌరవ శాసనసభ్యులు మల్లాది విష్ణు గారి సమక్షంలో ఎస్పై సౌజన్య గారు ఆమెకు యాప్ ప్రయోజనాలను క్షుణ్ణంగా వివరించారు. అనంతరం మల్లాది విష్ణు విలేకరులతో మాట్లాడారు. మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ అనతికాలంలోనే దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే ఝ తెలియజేశారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వం పూర్తిగా చేరువైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క గడపకు చేరే విధంగా సచివాలయ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాలన్నారు. అదేవిధంగా సంక్షేమ క్యాలెండర్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. గడిచిన రెండేళ్లల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం 5 కోట్ల రాష్ట్ర ప్రజానీకానికి దాదాపు రూ. 60 వేల కోట్ల సంక్షేమాన్ని అందించడం జరిగిందన్నారు. కావున సంక్షేమ కార్యక్రమాలన్నింటికీ కేంద్ర బిందువైన సచివాలయ వ్యవస్థపై అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. మరోవైపు ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'స్పందన' కార్యక్రమానికి అనూహ్యమైన స్పందన వస్తోందని ఈ సందర్భంగా మల్లాది విష్ణు అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు వికాస్, వర్మ, కృష్ణ, శేఖర్, సుబ్బారెడ్డి, దుర్గారావు, రామకృష్ణ, వీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు







నరసరావుపేట, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: .తెలుగుచలనచిత్ర రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకొని తన తండ్రి సూపర్ స్టార్ కృష్ణ అడుగుజాడల్లోనడుస్తూ,నటనలో దక్షిణ భారతదేశ చలన చిత్ర పరిశ్రమలో నెంబర్ వన్ స్థానాన్ని సొంతం చేసుకొని తండ్రికి తగ్గతనయుడిగాకీర్తినిగడించి తన చిత్రాల ద్వారా సంఘానికి మంచి సందేశాలను ఇవ్వటమే కాకుండా తానుచేస్తూ,అందరికి ఆదర్శంగా నిలిచిన ఒకే ఒక్క హీరో ప్రిన్స్ మహేష్ బాబు మాత్రమే అని అందుకే ఆయన లక్షలాది అభిమానులహృదయాలలో స్థిరమయినస్థానాన్నిసంపాదించుకున్నారని ఆంధ్రప్రదేశ్ బులియన్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయకుమార్ కొనియాడారు. స్థానిక 9వ వార్డు శ్రీనివాసనగర్ లోని తోడు-నీడ వృధాశ్రమం లో సోమవారం మధ్యాహ్నం సూపర్ స్టార్ మహేష్ బాబు 46 వ జన్మదిన వేడుకలు"ది టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ-మహేష్ బాబుయువశక్తి"పట్టణఅధ్యక్షులు యం.డి.ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకువై.యస్.ఆర్.కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు,బులియన్ మర్చంట్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయకుమార్ ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. జన్మదిన సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అక్కడ ఉన్న వృద్ధులందరికిపంచారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గడచిన 20 సంవత్సరాల నుండి అటు హీరో కృష్ణ పుట్టినరోజు, ఇటు మహేష్ బాబు పుట్టిన రోజుకార్యక్రమాలతోపాటుగాపలు సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు నిర్వాహకులను ఈసందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ-మహేష్ బాబు అభిమానులు, బి.కొండలరావు,ఎస్ కె.నబిబాజి,పి.శంకర్,కె.పౌలు, కొల్లిపరశ్రీనివాసరావు, విప్పర్ల సైదా,, ఎస్ కె.హుస్సేన్,ఎస్ కె.నాగూర్ వలి,ప్రిన్స్ బాషా, యమ్.డి. ఫయాజ్ పాల్గొన్నారు.

## కృష్ణ దాస్ లో కనిపించని దూకుడు..!

శ్రీకాకుళం, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: శ్రీకాకుళం జిల్లా పెద్దాయన, వైసీపీలో సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు మంత్రి అవుతారా లేదా ? అన్నది ఇపుడు చర్చగా ఉంది. దసరా లోపులోనే జగన్ మంత్రి వర్గ విస్తరణ చేపట్టడం ఖాయంగా కనిపిస్తోంది. దాంతో ఉత్తరాంధ్రాలో ఉండేది ఎవరు, కొత్తగా వచ్చి చేరేది ఎవరు అన్న చర్చ అయితే వాడిగా వేడిగా ఉంది. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన సీనియర్ ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావుకు ఈసారి మంత్రి పదవి కచ్చితంగా దక్కుతుంది అని ఆయన అభిమానులు ధీమాగా ఉంటే అలాంటిది ఏమీ ఉండదని మరో వైపు అంటున్నారు. ధర్మనా క్రిష్ణదాస్ ని ఉప ముఖమంత్రిగా, రెవెన్యూ వంటి కీలక శాఖను ఇచ్చి మరీ జగన్ ప్రోత్సహిస్తున్నారు. అయితే విస్తరణలో క్రిష్ణదాస్ కి కూడా ఉద్వాసన ఖాయమని అంటున్నారు.ఎంతటి కీలకమైన శాఖ ఇచ్చినా కూడా ఆయన దూకుడు చూపించలేకపోతున్నారు అన్నదే ప్రధాన ఆరోపణ. క్రిష్ణ దాస్ సహజంగా మెత్తగా ఉంటారు. రాజకీయాల్లో అది కుదరదు. ధర్మాన ప్రసాదరావు దూకుడుగా ఉంటారు. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా విషయానికి వస్తే అవతల పక్కన ఉన్నది ఏపీ టీడీపీ ప్రెసిడెంట్ అచ్చెన్నాయుడు. ఆయన అన్న కొడుకు రామ్మోహననాయుడు, వీరిద్దరూ జిల్లాలో టీడీపీకి ప్రాణం పోస్తున్నారు. పైగా గత ఎన్నికల్లో రాష్ట్రం అంతటా వైసీపీ స్వీప్ చేసినా రామ్మోహన్ నాయుడు ఎంపీగా వరుసగా రెండోసారి గెలిచారు. అటు అచ్చెన్నాయుడు టెక్కలిలో మళ్లీ గెలిచారు. వీరిద్దరే ఇటు జిల్లాలోనూ అటు రాష్ట్రంలోనూ టీడీపీకి ఫిల్లర్లుగా ఉన్నారు.అలాగే కూన రవికుమార్ మంచి దూకుడుగా ఉంటారు. ఆయన శ్రీకాకుళం జిల్లా పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడిగా ఉన్నారు. మరి ఇదే జిల్లాలో వైసీపీ నుంచి కూడా అలాంటి వారే ఉండాలన్నది జగన్ కోరికగా చెబుతున్నారు. రాజకీయాలలో తన వెంట నడిచారు అన్న విశ్వాసంతో క్రిష్ణ దాస్ కి ఇంతటి ఉన్నత స్థితిని జగన్ కల్పించారు. కానీ ఎన్నికల వేళ ఆయన నాయకత్వంలో వెళ్తే జిల్లాలో రిజల్ట్స్ తారుమారు అవుతాయన్న బెంగ అధినాయకత్వంలో ఉంది. అయితే క్రిష్ణదాస్ కంటే దూకుడు ఎక్కువగా ఉండే ధర్మాన ప్రసాదరావుకు మంత్రి పదవి దక్కుతుందా అన్నదే చర్చ.ధర్మాన ప్రసాదరావు సీనియరే కాదు, రాజకీయ వ్యూహాలు బాగా రచించగలరు, పైగా ప్రత్యర్థుల ఎత్తులను ఎప్పటికపుడు గమనిస్తూ చిత్తు చేయగలరు, అయితే ఆయనకు ప్రత్యర్థి పార్టీల నేతలతో లోపాయికారి ఒప్పందాలు ఉన్నాయన్నదే మైనస్ పాయింట్. రేపటి ఎన్నికల్లో ఎలాగైనా కింజరాపు ఫ్యామిలీని ఓడించాలనుకుంటున్న జగన్ కి ధర్మాన ప్రసాదరావు మీద నమ్మకం అయితే కుదరడంలేదుట. ఎందుకంటే కుల సమీకరణలకు ధర్మాన తలవంచేస్తారన్న టాక్ ఉంది. దాంతో జగన్ జిల్లాలో సరైన మొనగాడి కోసం చూస్తున్నారని టాక్. మొత్తానికి ధర్మాన ప్రసాదరావు ఆశలు తీరడం అయితే కష్టంగానే ఉంది.

## తాడో పేడోకు సిద్ధమవుతున్న జనసేనాని

విశాఖపట్టణం, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి:నసేన అధినేత పవన్ కల్యాణ్ ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకున్నా ఆయన సంతృప్తికరంగాలేరు. బీజేపీ తో వెళితే అధికారానికి మరో ఐదేళ్ల పాటు దూరం కాక తప్పదని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. ఇప్పటికే పార్టీ నేతల్లోనూ, క్యాడర్ లోనూ నిరుత్సాహం నెలకొంది. మరో ఐదేళ్లు అధికారం దక్కకపోతే పార్టీని మూసివేయడం తప్ప పవన్ కల్యాణ్ కు మరో మార్గం లేదు. అందుకే బీజేపీతో తెగదెంపుల కోసం వేచిచూస్తున్నారని సమాచారం.విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్య ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను ప్రతి ఒక్కరూ తప్పుపడుతున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం ప్రయివేటీకరణ వైపు మొగ్గు చూపుతుంది. ఇప్పటికే విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రయివేటీకరించవద్దని పవన్ కల్యాణ్ ఒకసారి ఢిల్లీ వెళ్లి బీజేపీ పెద్దలను కలసి వచ్చారు. కానీ వారి నుంచి స్పష్టమైన హామీని పొందలేకపోతున్నారు.నిజానికి విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యపై పవన్ కల్యాణ్ కు గళమెత్తాలని ఉంది. పోరాడాలన్న భావన ఉంది. కానీ బీజేపీతో ఉన్న పొత్తు అడ్డంకిగా మారింది. స్టీల్ ప్లాంట్ ను ప్రయివేటీకరిస్తే బీజేపీతో పాటు ఆ ప్రభావం తన పార్టీపై కూడా పడుతుందని పవన్ కల్యాణ్ కు తెలియంది కాదు. అందుకే సమయం కోసం వేచి చూస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోసారి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ అంశంపై ఢిల్లీ వెళ్లి రావాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.అప్పటికీ సానుకూలత రాకపోతే ఆ కారణంతో బీజేపీ నుంచి బయటకు రావాలని పవన్ కల్యాణ్ ఆలోచనగా ఉంది. ఏమీ చేయకుండా ఉంటే తాను రాజకీయంగా నష్టపోక తప్పదని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. ఈ సమస్యతో పాటు కాపు రిజర్వేషన్లపై కూడా పవన్ కల్యాణ్ ఒక స్టాండ్ ను ప్రకటించే అవకాశముందంటున్నారు. మొత్తం మీద ఏదో ఒక కారణంతో బీజేపీ నుంచి బయటపడేందుకే పవన్ కల్యాణ్ ప్రయత్నిస్తున్నారన్న టాక్ నడుస్తుంది.

## మంత్రి వర్సెస్ ఎంపీ....

విజయనగరం, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: విజయనగరం జిల్లా అంటే సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ ఇలాకా అని వేరేగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే ఉత్తరాంధ్రలో విజయసాయిరెడ్డి అడుగుపెట్టాక ముందు విశాఖ మీద పట్టు సాధించారు. ఆ తరువాత శ్రీకాకుళం జిల్లాను కూడా పొలిటికల్ గా తన కంట్రోల్ లోకి తెచ్చుకున్నారు. ఇపుడు మిగిలింది విజయనగరం జిల్లా. ఇది బొత్స సత్యనారాయణ రాజకీయ కోట. కానీ జగన్ కుడిభుజం లాంటి సాయిరెడ్డి సై అంటే ఇక్కడ కూడా సమీకరణలు ఒక్కసారిగా తారుమారు అవాల్సిందే. ఇపుడు అదే జరుగుతోంది మరి. విజయనగరం జిల్లాలో అంతా తనవాళ్ళకే టికెట్లు తెచ్చుకుని హల్ చల్ చేస్తున్న బొత్స సత్యనారాయణ కు మెల్లగా చెక్ పెట్టేస్తోంది అధినాయకత్వం.విజయనగరం జిల్లా ఎంపీ బెల్లాల చంద్రశేఖర్ అంటే బొత్స సత్యనారాయణ కు దగ్గర బంధువు. అన్నింటికీ మించి బొత్సకు నీడ. అయితే కొంతకాలంగా ఎంపీకి మంత్రికి బాగా దూరం పెరిగింది అంటున్నారు. దానికి చాలా కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా ఎంపీని కేవలం తన రాజకీయ అవసరలకే వాడుకుంటున్నారు అన్నది తెలిసిన విషయమే. వైఎస్సార్ సీఎం గా ఉన్నపుడు బొత్స సత్యనారాయణ తన సతీమణి ఝాన్సీని బొబ్బిలి ఎంపీ ఉప ఎన్నికల్లో పోటీకి దింపారు. అప్పటికి ఆమె జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా ఉన్నారు. ఆమె ఎంపీ కావడంతో ఆ సీటుని నమ్మిన బంటు అయిన బెల్లానకు ఇచ్చారు. ఇక 2014 నాటికి బెల్లానను ముందుగా వైసీపీలోకి పంపించింది బొత్సే అంటారు. తీరా బొత్స వచ్చాక చీపురుపల్లి సీటు తాను ఎగరేసుకుపోయారు.ఇక 2019 ఎన్నికల్లో విజయనగరం నుంచి ఎంపీ సీటుకు కూడా బొత్స సత్యనారాయణ తన సతీమణినే ప్రతిపాదించారు. కానీ అప్పటికే ఎక్కువ సీట్లు జగన్ ఆయన ఫ్యామిలీకి ఇవ్వడంతో నో చెప్పారట. దాంతో మళ్ళీ నీడలాంటి బెల్లానను వాడుకున్నారు. అలా చివరి నిముషంలో ఆయన ఎంపీ అయ్యారు. ఇపుడు చూస్తే ఎంపీని పక్కన పెట్టి అంతా అన్నట్లుగా కథ నడుపుతున్నారు. మరో వైపు చూస్తే 2024 నాటికి బొత్స ఝాన్సీయే విజయనగరం ఎంపీ అని బొత్స క్యాంప్ అపుడే ప్రచారం చేస్తోంది. దాంతో ఆయన వెంట ఉంటే తన రాజకీయ జీవితం ముగిసిపోయినట్లే అని భావించిన బెల్లాన ఏకంగా విజయసాయిరెడ్డికే చేరువ అయ్యారు అన్నది టాక్.ఇక బెల్లాన జిల్లా రాజకీయాల్లో దూకుడు పెంచేశారు. తనదైన శైలిలో ఆయన కేంద్ర మాజీ మంత్రి అశోక్ మీద విమర్శలు చేస్తున్నారు. అశోక్ మీద ప్రత్యక్షంగా విమర్శలు చేయడానికి బొత్స సత్యనారాయణ ఎపుడూ ముందుకురారు అన్నది తెలిసిందే. జిల్లాలో ఉన్న తెర వెనక బంధాలు అటువంటివి అంటారు. దాంతో విజయసాయిరెడ్డి ప్రోత్సాహంతో బెల్లాన అశోక్ మీదనే బాణాలు వేస్తున్నారు. జిల్లా రాజకీయాల్లో మరికొంతకాలం కొనసాగాలని అనుకుంటున్న ఆయన బొత్స సత్యనారాయణ మాదిరిగా చక్రం తిప్పాలని చూస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో విజయసాయిరెడ్డి ఆశీస్సులతో ఏకంగా చీపురుపల్లి నుంచి ఎమ్మెల్యేగా పోటీకి దిగాలనుకుంటున్నారు. అంటే బొత్స సత్యనారాయణ కే ఎసరు అన్న మాట. చూడాలి మరి ఈయన పాలిటిక్స్ కి బొత్స మార్క్ రియాక్షన్ ఎలా ఉంటుందో.

# ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం




గోనెగండ్ల ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: ఉపాధ్యాయ ఉద్యమ రథసారథి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(ఏపీ యుటిఎఫ్) 48వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గోనెగండ్ల మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది...

ఈ కార్యక్రమంలో ముందుగా యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎమ్.శంకర్ నాయక్,రామ్మోహన్ రావు, తాజుద్దీన్,రాఘవేంద్ర గార్లు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పతాకాన్ని ఆవిష్కరించారు...

తదనంతరం యుటిఎఫ్ నాయకులు జిక్రియా,చంద్రపాల్,బాబు గార్లు మాట్లాడుతూ 1974 ఆగస్టు 10న రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమంలో చరిత్రాత్మకమైన రోజు. అవకాశవాద రాజకీయాలు రెండు ప్రాంతాల తెలుగు ప్రజల మధ్యే ఏకత్వం సాధించాలనే విశాల భావానికి తూట్లు పొడిచాయి.ఉపాధ్యాయ ఉద్యమంపై దీని ప్రభావం తీవ్రంగా పడింది.పరిస్థితులు గమనించిన అభ్యుదయభావాలు గల కార్యకర్తలు యుటిఎఫ్ ను స్థాపించి అన్ని ప్రాంతాలు, అన్ని మేనేజిమెంట్లు,అన్ని కేడర్ల ఉపాధ్యాయులను ఏకత్రాటిమీదకు తెచ్చేందుకు కృషి చేశారు. సంఘం నడపడం సామాన్యమైన విషయం కాదు. నేడున్న సౌకర్యాలు ఆనాడులేవు. ఉద్యమంకోసం ఉద్యోగాలు వదులుకుని, జీవితాలు త్యాగం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఆనాటి నాయకులు అప్పారి వెంకటస్వామి,దాచూరి రామిరెడ్డి వారి పెన్షన్ సైతం సంఘానికి జమచేసి,సంఘం ఇచ్చిన అలవెన్స్ తో జీవించిన ఆదర్శ మూర్తులు. చెన్నుపాటి లక్ష్మయ్య ఆశయాలతో సంఘాన్ని ముందుకు నడిపించారు.

సమస్యలపై పోరాటాలు–విజయాలు

యుటియఫ్ ఏర్పడిన తర్వాత సమస్యలపై స్వతంత్రంగా ఉద్యమాలు చేయడంతోపాటు ఐక్య ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించాం. 1982లో ఒక్కరోజు సమ్మెతో రీగ్రూపింగ్ స్కేలు సాధించాం.అనంతరం రీగ్రూపింగ్ స్కేలుపై ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంట్ స్కీమ్ సాధించుకోవడం,ఉపాధ్యాయుల వేతనాలు పెరుగుదలలో అనూహ్యమైన మార్పులు వచ్చాయి. పండితులకు అప్ గ్రెడేషన్ 330 జిఓ,ఎయిడెడ్ టీచర్లకు డైరెక్ట్ పేమెంట్ సాధించుకున్నాం. మున్సిపల్ టీచర్లకు కమీషనర్ జీతాలు చెల్లించే నాటి నుండి 010 జీతాలు సాధించుకున్నాం. ఐటిడిఏ టీచర్ల, సిఆర్టిల సమస్యలు పరిష్కారానికి కృషి చేశాం. రూ. 398/–లు వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్లను రెగ్యులర్ చేయించుకున్నాం. గ్రేడ్–2 పండితులు, పిఇటిలను సెకండరీ గ్రేడ్ పోస్టుల్లోకి మార్పించడం, తర్వాత ఖాళీలు వచ్చినప్పుడు మొత్తం సర్వీస్తో వారి కేడర్కి బదిలీ చేయడం, రాజకీయ నాయకుల దయదాక్షిణ్యాలతో ఉపాధ్యాయ బదిలీలు జరుగుతున్న కాలంలో ఉపాధ్యాయులకు బదిలీల కౌన్సిలింగ్ సాధించుకున్నాం. అప్రెంటీస్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు సాధించుకోవడంతోపాటు అప్రెంటీస్ విధానమే రద్దు అయ్యేవరకు పోరాటం సాగించాం. స్పెషల్ విద్యా వాలంటీర్లను రెగ్యులర్ చేయడం, పెన్షన్ సౌకర్యం కల్పించడంలో ప్రధాన పాత్ర పోషించాం.సిపియస్ రద్దు విషయం రాజకియ ఎజెండాగా మార్చగలిగాం.

ఉద్యమపరంగా విస్తరించాం. నవ్యాంధ్ర ప్రదేశ్లో లక్షపైగా సభ్యత్వంతో, 5గురు ఎమ్మెల్సీలను గెలిపించు కుని, ఫ్యాప్టో, జెఏసి ఐక్య ఉద్యమాల్లో ప్రధాన భూమిక పోషించాం.

నేటి పరిస్థితులు – పరిణామాలు

నయా ఉదారవాద విధానాలు, సరళీకరణ ఆర్థిక విధానాలు అమలులోకి వచ్చిన తర్వాత పాలకుల విధానాలు మారాయి. విద్యారంగంలో అనేక మార్పులు వచ్చాయి. పోరాడి సాధించుకున్న సౌకర్యాలు ఒక్కొక్కటి రద్దు చేస్తున్నారు. అందులో భాగంగా పాత పెన్షన్ పోయి సిపిఎస్ వచ్చింది.

విద్యారంగంలో చేసిన ప్రయోగాల వల్ల ప్రాథమిక విద్య బలహీన పడి, ప్రజల విశ్వాసం కోల్పోయింది. విద్య మార్కెట్లో సరుకుగా మారింది. విద్యా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ చెందింది. ప్రభుత్వాలు తమ బాధ్యత నుండి తప్పుకుని డబ్బులు ఇస్తాం ఎక్కడైనా చదివించు కోండి అనే విధానంలోకి వచ్చాయి. తాజాగా కేంద్రం ప్రతిపాదించిన 'నూతన విద్యా విధానం–2019' ముసాయిదాలో విద్యను కేంద్రీ కరించే ప్రమాదాలు కనబడు తున్నాయి. కార్పొరేటీకరణతో విద్యారంగంలో మార్పులు తెస్తున్నారు. రాష్ట్రాల హక్కులు ఒక్కొక్కటి కోల్పోతున్నాయి.

కార్మిక చట్టాలను రద్దుచేసి ఉద్యోగుల ప్రజాస్వామిక హక్కులు తొలగిస్తున్నారు. వేతన సవరణ కమిటీలు అవసరం లేదని ప్రతిపాదనలు వస్తున్నాయి. రైల్వేలో పని ఆధారంగా 57 సం॥ల వయస్సు లేదా 30 సం.ల సర్వీస్ కి రిటైర్మెంట్ ఇవ్వాలని చర్చిస్తున్నారు. ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా ప్రకటిస్తున్నారు.

ఈ నేపథ్యంలో ఉద్యమాలు మరింత సంఘటితం కావాలి. ప్రజాస్వామిక హక్కులు కాపాడుకోవాలి. దీనికి భిన్నంగా సమస్యకో సంఘం పెట్టే పరిస్థితి నేడు వచ్చింది. ఉపాధ్యాయులు ఎన్ని ముక్కలుగా, వర్గాలుగా చీలిపోతే ప్రభుత్వాలకు అంత మేలు అనేది గమనించాలి. సమస్యలకు మూలమైన పాలకులను ప్రశ్నించడం మానేసి ఉపాధ్యా యులకు రక్షణగా వున్న సంఘాలను విమర్శించుకునే దాకా వచ్చాము. పాలకులు అనుకున్నవి అమలు చేసుకుంటూ పోతున్నారు. కార్పొరేట్ లకు అనుకూల చట్టాలు తెస్తున్నారు. విద్యా వ్యవస్థను బలహీనపరిచిన ప్రభుత్వమే మన పాఠశాలల్లో ప్రమాణాలు తగ్గిపోతున్నాయని, దీనికి కారణం ఉపాధ్యాయులే అని ప్రచారం చేస్తున్నారు.

నేడు ఉపాధ్యాయ ఉద్యమం ముందు అనేక సవాళ్ళు వున్నాయి. సమాజాభివృద్ధి, విద్యాభివృద్ధితో ముడిపడి ఉంది. అలాంటి విద్యను కార్పొరేటీ కరణ చేస్తున్నారు. ఉపాధ్యాయుల సౌకర్యాలు రద్దు చేస్తున్నారు. ఉద్యమాలను నిర్వీర్యం చేస్తున్నారు.

యుటియఫ్ ఏర్పడిన నాటికి నేటికి పరిస్థితి భిన్నంగా ఉంది. ఈ ప్రమాద ఘంటికలను ఎదుర్కోవాలంటే ఉపాధ్యాయులు చైతన్య వంతులు కావాలి. సంఘటితం కావాలి. విశాల ఐక్యత ఏర్పడాలి. కోల్పోతున్న హక్కులు సాధించుకోవాలి. అందరికీ సమానమైన, నాణ్యమైన విద్య అందించ గలిగే ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడు కోవాలి.

యుటియఫ్ 48 వ ఆవిర్భావ దినోత్సవం(ఆగష్టు -10) సందర్భంగా అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ మన ఆశయాలుగా, హక్కులు బాధ్యతలుగా రెండు నేత్రాలుగా గుర్తించి ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి నిరంతరం కృషి చేయడానికి పునరంకితమవుతూ సంఘ అభివృద్ధికీ తోడ్పడుదాం అని పిలుపునిచ్చారు....

జెండా ఆవిష్కరణ అనంతరం గవర్నమెంట్ జెనరల్ హాస్పిటల్ నందు ఉన్న రోగులకు,గర్భిణీలకు డిప్యూటీ %ణవీ౹నా% డాక్టర్.రఘురామ రెడ్డి గారి చేతుల మీదుగా గోనెగండ్ల యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో బ్రెడ్లు, పండ్లు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పద్మ,చంద్రపాల్, రామన్,వి జయ్, అక్బర్, ఖాజాన్న,నాగరా జు,నరసింహులు, నాగరాజు, ఉసేన్,ఖాజా మొదలగువారు పాల్గొన్నారు...

## నాగెండ్ల హరికృష్ణ కి నివాళులర్పించిన జి.వి.ఆంజనేయులు



నరసరావుపేట,ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి వీరాభిమాని అయినా నాగెండ్ల హరికృష్ణ నిన్న వినుకొండ దగ్గర జరిగిన యాక్సిడెంట్లో మరణించారు. ఈ సందర్భంగా సోమవారం ఇది ఆంజనేయులు హరికృష్ణ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ సందర్భంగా జి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ హరికృష్ణ మరణం పార్టీకి తీరనిలోటని,ఆయన అకాల మరణానికి చింతిస్తూ వారి పవిత్రఆత్మకు శాంతి కలగాలని హరికృష్ణ భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు.హరికృష్ణ కుటుంబానికి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూటిడిపి హరికృష్ణ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారులి.ఈ కార్యక్రమంలో నరసరావుపేట,వినుకొండ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

## దోషులను శిక్షించి వి5 జర్నలిస్ట్ కు న్యాయం చేయాలి




గోనెగండ్ల ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రమైన గోనెగండ్లలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఏపీఎంఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్ మాట్లాడుతూ నంద్యాలలో నడిరోడ్డుపై వి5 పాత్రికేయుడిని కిరాతకంగా హత్య చేయడం హేయమైన చర్య అని,ఈ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. సమాజంలో ఎంతోమంది రిపోర్టర్లు నీతి,నిజాయితీతో, ఎటువంటి పక్షపాతం లేకుండా సమాజంలోని అన్యాయాలను, అవినీతి అధికారులను నిలదీస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.కానీ నేడు అటువంటి నీతి నిజాయితీ ఉన్న రిపోర్టర్లకు భద్రత లేకుండా పోయిందని, అందుకు ఉదాహరణ నంద్యాలలోని పాత్రికేయుని హత్య అన్నారు.సభ్య సమాజం తలదించుకునే ఇటువంటి చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని,దోషులు ఎంతటి వారైనా వెంటనే శిక్షించాలని, అలాగే బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా బాధిత కుటుంబానికి న్యాయం జరగకపోతే ఖచ్చితంగా పోరాడుతామన్నారు.బాధిత కుటుంబానికి ఏపీఎంఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. అలాగే జిల్లాలోని ప్రతి ఒక్క రిపోర్టరుకు భద్రత పెంచాలని, అక్రిడేషన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.


# కరోనా థర్డ్ వేవ్ వచ్చినా ధీటుగా... ఎదుర్కొనేందుకు కార్యాచరణ ప్రణాళిక

### గుడివాడ ప్రభుత్వాసుపత్రిలో పీడియాట్రిక్ వార్డు
### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని





గుడివాడ, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: : కరోనా థర్డ్ వేవ్ వచ్చినా ధీటుగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. మంగళవారం కృష్ణాజిల్లా గుడివాడ ఏరియా ప్రభుత్వాసుపత్రిలో థర్డ్ వేవ్ నేపథ్యంలో సిద్ధం చేస్తున్న పీడియాట్రిక్ వార్డు, కోవిడ్ కేంద్రంలో కరోనా రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై మంత్రి కొడాలి నాని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ కరోనా థర్డ్ ను దృష్టిలో పెట్టుకుని గుడివాడ ఏరియా ప్రభుత్వాసుపత్రిలో పీడియాట్రిక్ వార్డును ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొత్తం 20 ఆక్సిజన్ బెడ్స్ అందుబాటులో ఉంటాయన్నారు. వీటిలో 10 ఐసీయూ బెడ్స్ ఉంటాయని తెలిపారు. ప్రభుత్వాసుపత్రికి అదామా కంపెనీ ఆక్సిజన్ గ్యాస్ జనరేట్ ప్లాంట్ ను అందజేసిందన్నారు. టెక్నీషియన్లు ప్లాంట్ ను బిగించే పనిలో ఉన్నారని చెప్పారు. ఈ ప్లాంట్ ద్వారా నిరంతరాయంగా ఆక్సిజన్ బెడ్స్ పై చికిత్స పొందుతున్న రోగులకు అవసరమైన ఆక్సిజన్ను అందజేయవచ్చన్నారు. ఈ ప్లాంట్ తో పాటు ప్రభుత్వం కూడా మరో ఆక్సిజన్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. కరోనా సెకండ్ వేవ్ ను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు గుడివాడ ప్రభుత్వాసుపత్రిలో కోవిడ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాదాపు 200 మందికి పైగా కోవిడ్ రోగులకు వైద్యం అందించామని, ప్రస్తుతం ఈ కేంద్రంలో ఏడుగురు కరోనా వైరస్ సోకిన రోగులు చికిత్స పొందుతున్నారని చెప్పారు. కోవిడ్ కేసులు తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో ప్రజలు మాస్కులను ధరించి మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వం కూడా నిబంధనలను కొద్దికొద్దిగా సడలిస్తూ వస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ కోవిడ్ నిబంధనలను పాటించాలని సూచించారు. ఇదిలా ఉండగా థర్డ్ వేవ్ ను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్రంలోని బోధనాసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలతో పాటు 462 ప్రైవేట్ ఆసుపత్రులను కూడా ప్రభుత్వం సిద్ధం చేస్తోందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో చాలా వరకు 50 నుండి 100 పడకల లోపు ఆసుపత్రులు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. 100 పడకల కంటే ఎక్కువగా 65 ఆసుపత్రులు ఉన్నాయన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో డీ టైప్ ఆక్సిజన్ సిలిండర్లను సిద్ధం చేసుకోవాలని ఇప్పటికే ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను జారీ చేసిందన్నారు. అలాగే ఆక్సిజన్ కాన్సన్ ట్రేటర్లను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించామన్నారు. సాధారణ పడకలతో పాటు ఆక్సిజన్ పడకలు కూడా సిద్ధమవుతున్నాయన్నారు. ఎటువంటి సమయంలో రోగులు వచ్చినా వారికి వైద్య సేవలందించేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందన్నారు. ఈ నెలాఖరు నాటికి అన్ని ఆసుపత్రుల్లో పూర్తిస్థాయి వైద్య సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. నర్సింగ్, పారామెడికల్, ఫార్మసీ, ఎంబీబీఎస్, పీజీ చదువుతున్న వైద్య విద్యార్థులను కూడా కోవిడ్ సేవల్లో వినియోగించుకోవాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి కొడాలి నాని చెప్పారు.



# ప్రజాపాలన


## సంపాదకీయం

బుధవారం 11, ఆగష్టు 2021

# అప్పుల్లో ఆల్ టైమ్ రికార్డులు!

అసమర్థ పరిపాలన, తప్పుడు విధానాలు, మూర నిర్ణయాలతో జగన్ ప్రభుత్వం తన రెండున్నరేళ్ళ జమానాలోనే ఆంధ్రప్రదేశ్?ను ఆర్థికంగా దివాలా అంచుకు నెట్టింది. రాజకీయ ప్రయోజనాల దృష్టితో గాక, రాష్ట్ర ప్రయోజనాల దృష్టితో పరిపాలన సాగించి ఉంటే నేడు ఇంతటి దురవస్థ దాపురించేది కాదు. రాష్ట్ర ప్రభుత్వం హద్దుమీరి చేసిన సార్ధకత లేని అప్పులు రాష్ట్ర భవిష్యత్తు పట్ల ఆందోళన కలిగిస్తున్నాయి. ఎఫ్.ఆర్.బి.ఎమ్ పరిధిని అతిక్రమించి దొరికిన చోటల్లా అప్పులు తేవడవే కాకుండా, భారతీయ రిజర్వ్ బ్యాంకు, కేంద్ర ప్రభుత్వం కళ్ళుగప్పి, బడ్జెట్టులో అప్పుల వివరాలను చూపకుండా దాస్తోంది వైసీపీ ప్రభుత్వం. 1953లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటి నుంచి 2019 మే నెలలో తెలుగు దేశం ప్రభుత్వం దిగిపోయే వరకు దాదాపు 66 ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వాలు అప్పులు తీసుకొనేందుకు ఇచ్చిన ష్యూరిటీల విలువ రూ.60వేలకోట్లు కాగా, జగన్ అధికారం చేపట్టిన రెండేళ్లలోనే కార్పొరేషన్ల నుంచి అప్పులు చేసుకోవడానికి ఇచ్చిన ష్యూరిటీల విలువ రూ.60 వేలకోట్లు. అంతే కాదు బడ్జెట్టులో చూపకుండా, బయటికి వెల్లడించకుండా మరో రూ.25వేల కోట్లకు గ్యారంటీలు ఇచ్చినట్లు సమాచారం. ఈ అప్పులన్నీ అభివృద్ధి కోసం తెస్తున్నారంటే అర్థం ఉంది. కానీ ప్రభుత్వ రోజువారీ ఖర్చులకు, రాజకీయ అవసరాల కోసం ప్రకటించిన పథకాల అమలుకు, ఉద్యోగుల జీతాలకు, కాంట్రాక్టర్ల బిల్లులకు, వడ్డీ చెల్లింపులకు దొరికిన చోటల్లా అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. రానున్న రోజుల్లో రాష్ట్రానికి అప్పు పుట్టే పరిస్థితి లేకుండా చేశారు. ఆదాయం పెంచుకొనే మార్గాలు అన్వేషించకుండా రాష్ట్ర ఆర్థిక మంత్రి అప్పులు కోసం చిప్పలు పట్టుకొని ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారు. తాము తప్పుడు విధానాలను అవలంబిస్తూ మరో పక్క ఉద్యోగులను శిక్షిస్తున్నారు. ప్రభుత్వం ఎక్కడ ఋణం తెచ్చినా, ఋణానికి ఎక్కడ గ్యారంటీ ఇచ్చినా దానిని కచ్చితంగా అసెంబ్లీ ముందు ఉంచాలి. ఇది రాజ్యాంగ నిబంధన. జగన్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా రూ.25వేలకోట్ల ఋణం తీసుకోవడానికి మద్యం అమ్మకాలపై 10శాతం రిటైల్ టాక్స్ విధించింది. ఆ మొత్తాన్ని ఎస్.బి.ఐ ఎస్క్రో ఖాతాకు మళ్లించారు. ఆ ఆదాయాన్ని హామీగా చూపించి రూ.25 వేలకోట్ల ఋణం తెచ్చారు. దానిని అసెంబ్లీ ముందు ఉంచకుండా దాచారు. ఇది తీవ్రమైన రాజ్యాంగ ఉల్లంఘన. ఎఫ్.ఆర్.బి.ఎమ్ చట్టాన్ని జగన్ ప్రభుత్వం గత రెండేళ్లుగా ఉల్లంఘిస్తోంది. ఎడాపెడా గ్యారెంటీలు ఇస్తూ వేల కోట్ల ఋణాలు తెస్తూ వాటిని ఎఫ్.ఆర్.బి.ఎమ్ పరిధిలో చూపకుండా కేంద్రం, ఆర్బీఐ కళ్ళకు గంతలు కట్టింది. ఎవరిని ఏ విధంగా మోసం చేయాలో జగన్ ప్రభుత్వానికి తెలిసినంతగా ఏ రాష్ట్ర ప్రభుత్వానికీ తెలియదు. ఎఫ్.ఆర్.బి.ఎమ్ చట్టం ప్రకారం రాష్ట్ర జీఎస్డీపీలో మూడు శాతాన్ని ఋణంగా తీసుకునే అవకాశం మాత్రమే ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడి నుంచి అప్పు తీసుకున్నా అది ఎఫ్.ఆర్.బి.ఎమ్ పరిమితికి లోబడే ఉండాలి. కానీ రాష్ట్రం ప్రభుత్వం మూడు శాతం మొత్తాన్ని ఆర్బీఐ ద్వారా బహిరంగ మార్కెట్ నుంచి అప్పులుగా తెస్తుంది. ఇవి కాకుండా ఉద్యోగుల ఈపీఎఫ్ నిధులు, నాబార్డు, హడ్కో, ఈఏపీ ప్రాజెక్టుల ఋణాలు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి తీసుకునే అప్పులను ఆ మూడు శాతం పరిధిలోకి తీసుకురావడం లేదు. గత రెండేళ్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇలా ఎఫ్.ఆర్.బి.ఎమ్ చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తోంది. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆర్థిక వ్యవహారాల సమాచారం అంతా ప్రజలకు తెలియాల్సిందే. రాష్ట్ర ఆర్థిక సంక్షోభానికి ప్రధాన బాధ్యత ముఖ్యమంత్రి స్వీయ పర్యవేక్షణలో వుండే సి.ఎఫ్.ఎమ్.ఎస్, ఆర్థిక శాఖ సెక్రటరీలది. కానీ కొందరు ఉద్యోగులను బాధ్యులను చేసి శిక్షించడం ఏమిటి? చేస్తున్న అప్పులకు సమాధానం చెప్పలేక, తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు లీకులు ఇచ్చారని ఉద్యోగులను బలి చెయ్యడం ఏమిటి? ప్రజలు చెల్లించే పన్నులే ప్రభుత్వ నిధులు. పన్ను ఆదాయాన్ని ఖర్చు చెయ్యడానికి నిబంధనలున్నాయని ప్రభుత్వాని తెలియదా? నిజంగా వాటిని ప్రజల కోసమే ఖర్చు చేస్తే రాజ్యాంగ ఉల్లంఘనలకు ఎందుకు పాల్పడినట్టు? అసెంబ్లీకి, కాగ్‌కు, కేంద్రానికి, ఆర్బీఐకు చెప్పకుండా ఖర్చులు ఎందుకు దాచారు? పైగా తమ చేతకానితనాన్ని, అవినీతిని కప్పిపుచ్చుకొనేందుకు తెలుగుదేశం ప్రభుత్వంపై నిందలు వేయటం సిగ్గు చేటు. తెలుగుదేశం ప్రభుత్వం కన్నా వైసీపీ ప్రభుత్వం సంక్షేమానికి అధికంగా ఖర్చు పెట్టింది లేదు. అభివృద్ధికి చేసిన వ్యయం కూడా లేదు. సాగునీటి ప్రాజెక్టులకు అయిదేళ్లలో తెలుగుదేశం ప్రభుత్వం రూ.67వేల కోట్లు ఖర్చు చేసి 23 ప్రాజెక్టులను పూర్తి చేసి 32 లక్షల ఎకరాలకు సాగునీరు అందించింది. వైసీపీ ప్రభుత్వం సాగునీటికి రెండేళ్లలో రూ.9.459కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. గత ప్రభుత్వం రూ.36వేల కోట్లు ఖర్చు చేసి 10 వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసింది. ఈ ప్రభుత్వం వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని మాత్రమే పెంచగలిగింది. జగన్ ప్రభుత్వం చెప్పుకొంటున్నట్లు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలకు ఖర్చు పెట్టి వుంటే ప్రజల తలసరి ఎందుకు పెరగలేదు? ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తెలుగుదేశం ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు చెల్లించగా జగన్ ప్రభుత్వం కేవలం 11లక్షల మందికి మాత్రమే చెల్లించింది. తెలుగుదేశం ప్రభుత్వం సున్నా వడ్డీ కింద రైతు ఋణాలను, డ్వాక్రా ఋణాలను రూ.3లక్షల వరకు ఇవ్వగా వైసీపీ ప్రభుత్వం ఆ మొత్తాన్ని లక్షరూపాయలకు తగ్గించింది. దేశంలోనే అత్యధిక అప్పులు ఉన్న మూడో రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రికార్డులకు ఎక్కింది. జీఎస్డీపీలో అప్పుల నిష్పత్తి 37.6 శాతానికి చేరడం ఆందోళనకరం. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో చిక్కుకొన్నది. రెండేళ్ళుగా చెల్లించాల్సిన బిల్లులే లక్ష కోట్లు పెండింగులో ఉన్నట్లు సమాచారం. బిల్లులు, పథకాలు పక్కన పెట్టినా జీతాలు, పింఛన్లు కూడా ఇవ్వలేని దుస్థితి. రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీ విధించాల్సిన పరిస్థితిని తెచ్చారు. 2019–2020లో 57 రోజులు ఓవర్ డ్రాఫ్టుకు వెళ్లారు. స్పెషల్ విత్ డ్రాల కోసం 37రోజులు, వేతనాల కోసం 128రోజులు, మొత్తంగా ఏడాదిలో 221రోజులు అప్పులకు వెళ్లారు. రెండేళ్లలో సగటు ఆర్థిక లోటు 4.8శాతం, ద్రవ్య లోటు 4.8శాతం, రెవెన్యూ లోటు 3.1శాతం, అప్పులు 33.7శాతం చొప్పున ఉన్నాయి. గత రెండేళ్ళుగా రాష్ట్రంలో సృష్టించిన ఆస్తి ఒక్కటి కూడా లేదు. ఒక్క ప్రాజెక్టు నిర్మాణం కానీ, ఒక్క రోడ్డు నిర్మాణం కానీ చేపట్టలేకపోయారు. ఎక్కడా బొచ్చెడు కాంక్రీట్ వెయ్యలేదు. తట్ట మట్టి తియ్యలేదు. మరి తెచ్చిన లక్షల కోట్ల అప్పులు, ప్రజలపై అనేక విధాలుగా పన్నులు వేసి ముక్కు పిండి వసూలు చేస్తున్న 75 వేల కోట్ల రూపాయలు ఎవరి జేబుల్లోకి వెళ్ళాయి. తప్పుడు విధానాలు, స్వార్థ రాజకీయ ప్రయోజనాలు రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టాయి. అనుభవ రాహిత్యం, అజ్ఞానం, అవినీతి, మూర?త్వం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుని బలిపెడుతున్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేసి వాస్తవాలను ప్రజల ముందుంచాలి. ఆడలేక మద్దెల ఓడు అన్న చందంగా ఇప్పటికైనా గత ప్రభుత్వం మీద నిందలు మానాలి. చేతకాని పరిపాలనా నిర్వాహకాన్ని గత ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం ఆపాలి.

# బహుజన రాజకీయాలకు కొత్త వెలుగు



ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తన ఉద్యోగానికి రాజీనామా చేసి బిఎస్‌పిలో చేరిన నేపథ్యంలో తెలంగాణలో మళ్ళీ బహుజన రాజకీయాలపై విస్తృత చర్చ సాగుతోంది. బహుజన మహనీయుల వారసత్వ రాజకీయాలను కొనసాగించాలనే ప్రవీణ్ కుమార్ నిర్ణయం అహ్వానించదగ్గది. భారతదేశ రాజకీయ చరిత్రలో కాన్షిరామ్ పోరాటం ఒక మౌలిక మార్పు తెచ్చింది. ఫూలే– అంబేద్కర్ నిజమైన వారసునిగా ఆయన ఈ దేశ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చివేసాడు. అంబేద్కర్ వాదానికి మళ్ళీ జీవంపోసి బహుజనులు ఏ నాటికైనా ఈ దేశ పాలకులు కాగలరనే నమ్మకాన్ని, విశ్వాసాన్ని అందించాడు. దక్షిణ భారతదేశంలో కాన్షిరామ్ 1990 దశకంలోనే ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో బిఎస్‌పి శాఖలు ప్రారంభించినప్పటికి ఈనాటికీ సరైన ఫలితాలు రాకపోవడానికి కారణాలు అనేకం. కాన్షిరామ్ ఉత్తరభారతంలో బిఎస్‌పి సాధించిన విజయాలను చూపుతూ దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీని విస్తరించాలనుకున్నందున, పార్టీకి కావల్సిన నాయకులను అందించే బామ్‌సెఫ్ బలంగా నిర్మాణం కాకుండానే బిఎస్‌పి కార్యక్రమాలు ప్రారంభించింది. వివిధ ఉద్యమాల్లో పాల్గొన్నవారితో పార్టీని నిర్మించే ప్రయత్నం చేసారు కానీ, ఈ ఎత్తుగడ సరైన ఫలితాలను ఇవ్వలేదు. అయినప్పటికి తెలుగు రాష్ట్రాల్లో 1989 నుండి ఇప్పటి వరకు ఎంతోమంది కార్యకర్తలు, అభిమానులు పార్టీ కోసం పనిచేస్తున్నారు. కాన్షిరామ్ ఉత్తర భారతంలో దళితులు, చమార్ల కేంద్రంగా బహుజన కులాలను సమీకరించాడు. బహు జన వాదంతో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సమూహాల నుండి ఎంతోమందిని ప్రజా ప్రతినిధులుగా తీర్చిదిద్దాడు. తెలుగురాష్ట్రాల్లో బిఎస్‌పికి కనీసం ఏదో ఒక కులం పునాది బలంగా కావల్సివుండేకాని అది జరుగలేదు. ఇపుడైనా కొత్త నాయకత్వం అన్ని కులాలను కలుపుకొనిపోయి గట్టి నిర్మాణం చేయవల్సివుంది. బహుజన కులాల్లో అనేక సంఘాలు ఉన్నాయి. కులాల వారిగా చైతన్యమవుతూ విశాల బహుజన రాజకీయాలు నిర్మించడం అవసరం. తెలంగాణలో మాల, మాదిగ సంఘాలు వర్గీకరణ వ్యతిరేక, అనుకూల అంశాల చుట్టూ తిరుగుతున్నాయి, లేదా వివిధ సందర్భాల్లో జరుగుతున్న దాడులు, ప్రభుత్వ దళిత వ్యతిరేక అంశాలపై ధర్నాలు, రాస్తారోకోలు చేస్తు న్నాయి. వారి కార్యక్రమాల్లో స్పష్టమైన రాజకీయ ఎజెండా కనబడదు. ఇక ఓబిసి కులాల్లో సంఖ్యాపరమైన ఆధిక్యం ఉండి, ఆర్థికంగా వెసులుబాటు వున్నవారు అధికార పార్టీల్లో భాగమవుతూ తమ కులాలను అ పార్టీ కోసం సమీకరించడం జరుగుతోంది. తెలంగాణ వచ్చిన తర్వాత అనేకమంది బహుజన కులాల మేధావులు, రచయితలు ప్రభుత్వ పదవులు చేపట్టి అటు ప్రభుత్వంలోనూ ఏమీ చేయ లేక, ఇటు అన్యాయాల మీదా గొంతు విప్పలేక సందిగ్ధంలో ఉన్నారు. స్వతంత్ర బహుజన రాజకీయాలు కష్టమనీ, ప్రభుత్వాల నుండి దక్కే సంక్షేమ పథకాల రూపంలోనే సాధికారత సాధించుకోవాలనే వాదనను కూడా ముందుకు తెస్తున్నారు. ఇది బహుజన రాజకీయాల భవిష్యత్తుకు ప్రమాదకరం. తెలంగాణలో గత 70 సంవత్సరాలుగా రెడ్డి, కమ్మ, వెలమ రాజకీయాలను బహుజన సమూహాలు అనుభవించి వున్నాయి. సంక్షేమ పథకాల ముసుగులో బహుజనులు తమ రాజ్యాధికార కాంక్షను వదులుకోవద్దు. కుల వ్యవస్థ ఈ కులాలకు నిరాకరించిన నాయకత్వ హక్కును తిరిగి సాధించడమే అసలైన పరిష్కారం. నాయకత్వం ఇతరులు ఇస్తే కాదు, సాధించుకోవల్సిన విలువ. అందుకే బహుజన స్వతంత్ర, ప్రత్యామ్నాయ రాజకీయాలు అనివార్యం. బహుజన రాజకీయాలకు భావజాలం, నాయకత్వం, నిర్మాణం పునాదిరాళ్ళు. బీఎస్పీకి భావజాల స్పష్టత ఉన్నప్పటికీ తెలంగాణలో ఇంతకాలం నాయకత్వ కొరత ఉన్నది. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఒక ప్రభుత్వాధికారిగా విస్తృతమైన అనుభవం ఉన్న వ్యక్తి. విద్యారంగంలో విలువైన ఫలితాలు సాధించడమే కాక, సృజనాత్మకంగ అలోచించగలిగే వ్యక్తి. ప్రజా క్షేత్రంలో ఆయన ఎంతో ముందు చూపుతో పనిచేసే అవకాశం ఉంది. బహుజన నాయకత్వాన్ని బలంగా తయారు చేసే క్రమంలో పౌరసమాజంలోని అనేక ప్రజాస్వామిక సమూహాలతో కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయి.

# చమురు ఆదాయాన్ని ఏంచేస్తున్నారు?




అంతర్జాతీయ విపణిలో బ్యారెల్ చమురు ధర 2015లో 111 డాలర్లుగా ఉంది. కొవిడ్ మహమ్మారి ఫలితంగా ఈ ధర 2020లో 23 డాలర్లకు పడిపోయింది. కేంద్ర ప్రభుత్వం చమురుపై ఎక్సైజ్ సుంకాన్ని పెంచింది. ఇప్పుడు అంతర్జాతీయ విపణిలో చమురు ధర మళ్ళీ పెరుగుతోంది. బ్యారెల్ చమురు ధర ప్రస్తుతం 76 డాలర్లుగా ఉంది. అయినప్పటికీ ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించలేదు. ఫలితంగా దేశీయ మార్కెట్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.100కి పైగా పెరిగిపోయింది. చమురు ధర పెరుగుదలతో అన్ని సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. దేశ ఆర్థికాభివృద్ధిని ఇది ప్రతికూలంగా ప్రభావితం చేస్తోంది. చమురు ధర అధికంగా ఉండడం వల్ల సమకూరే ప్రయోజనాలతో ఆ ప్రతికూల ప్రభావాలను అంచనావేయవలసి ఉంది. మనం వినియోగించుకుంటున్న చమురులో 85 శాతాన్ని దిగుమతి చేసుకుంటున్నాం. అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులు, ఇతర ఆందోళనకర పరిణామాల వల్ల చమురును దిగుమతి చేసుకోలేకపోతే మన ఆర్థిక కార్యకలాపాలు అస్తవ్యస్తమైపోతాయి. చమురు ధరను పెంచితే మన వినియోగం తగ్గుదలకు దారితీస్తుంది. చమురు దిగుమతులపై ఆధారపడడం తగ్గిపోయి మన ఆర్థిక సార్వభౌమత్వం పటిష్ఠమవుతోంది. మరో ముఖ్యమైన విషయమేమిటంటే చమురు వినియోగంతో కార్బన్ ఉద్గారాలు పెరిగిపోతాయి. భూతాపం మరింతగా తీవ్రమవుతుంది. ప్రాకృతిక విపత్తులు మరింత తరచుగా సంభవిస్తాయి. చమురు ధరను పెంచితే వినియోగం తగ్గి కార్బన్ ఉద్గారాలూ తగ్గుతాయి. ఈ పెరుగుదల దేశ ఆర్థిక సార్వభౌమత్వంపై చూపించే సానుకూల ప్రభావంతో పోల్చినప్పుడు అది ఆర్థికాభివృద్ధిపై చూపించే ప్రతికూల ప్రభావం తక్కువేనని నేను విశ్వసిస్తున్నాను. చమురుపై విధించిన ఎక్సైజ్ సుంకంతో లభిస్తున్న ఆదాయాన్ని ఉపయోగిస్తున్న తీరుతెన్నులలోనే సమస్య అంతా ఉంది. పెరిగిన ఆదాయాన్ని మూల ధన వ్యయాలకు, సంక్షేమ కార్యక్రమాలకు వినియోగిన్నట్టు ప్రభుత్వం చెబుతోంది. వాస్తవాలు ఈ వాదనకు విరుద్ధంగా ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూలధన వ్యయాలు రూ.1,15,000 కోట్ల మేరకు పెరిగిన మాట నిజమే. అయితే మూలధన ఆస్తుల విక్రయం వల్ల ప్రభుత్వానికి రూ.1,42,000 కోట్ల ఆదాయం సమకూరింది. దీన్ని బట్టి చమురు ఆదాయాన్ని మూల ధన వ్యయాలకు ఉపయోగించడం లేదని స్పష్టమవుతోంది. చమురు రాబడిని సంక్షేమ వ్యయాలకు వినియోగిస్తున్నామనేది ప్రభుత్వం చేస్తున్న రెండో వాదన. ఇది కూడా సందేహాస్పదమే. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం వ్యయాలలో 34 శాతం కోత విధించారు. ప్రధానమంత్రి కిసాన్ యోజన వ్యయాన్ని గత ఏడాది రూ.75,000కోట్ల నుంచి రూ.65, 000 కోట్లకు తగ్గించారు. గ్రామీణ విద్యుద్దీకరణ వ్యయాలను రూ.4500 నుంచి రూ.3500 కోట్లకు తగ్గించారు. అసలు నిజమేమిటంటే చమురుపై భారీగా ఎక్సైజ్‌సుంకం విధింపుతో లభిస్తున్న ఆదాయాన్ని ప్రభుత్వ ఉపయోగాన్ని అధికం చేసేందుకు వినియోగిస్తున్నారు. ప్రభుత్వవ్యయాలను 'మూలధన', 'రెవెన్యూ' వ్యయాలుగా వర్గీకరిస్తారు. ఒక పెట్టుబడి ఆస్తిని లేదా స్థిరాస్తిని కొనుగోలు చేసేందుకు వెచ్చించిన మొత్తం, ఆ ఆస్తి సామర్థ్యాన్ని పెంచేందుకు చేసే వ్యయం మూలధన వ్యయం. ఇలాంటి ఆస్తులపై చేసిన ఖర్చు ప్రయోజనం అనేక సంవత్సరాల పాటు ఉంటుంది. ఏ ఖర్చు ప్రయోజనమైతే సంబంధిత సంవత్సరానికే పరిమితమవుతుందో దానిని రాబడి ఖర్చు అంటారు. ఇది పునరావృతమయ్యే స్వభావం గల వ్యయం. హైవేల నిర్మాణం మొదలైనవి మూలధన వ్యయాల కిందకు వస్తాయి. ప్రభుత్వోద్యోగులకు చెల్లించే వేతన భత్యాలు రెవెన్యూ వ్యయాల కిందకు వస్తాయి. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో ప్రభుత్వ రెవెన్యూ వ్యయాలు రూ.30,000 కోట్ల మేరకు పెరిగాయి. గత నెల 1న ప్రభుత్వోద్యోగుల డిఏ (అధిక ధరల భత్యం)ను 17 నుంచి 28 శాతానికి పెంచారు. చమురు ఉత్పత్తుల విక్రయాల నుంచి లభిస్తున్న ఆదాయాన్ని ఉద్యోగుల వేతన భత్యాల పెంపుదల తదితర ప్రభుత్వ వ్యయాలను పెంచేందుకే ఉపయోగిస్తున్నారనేది స్పష్టం. ప్రస్తుతం మన ఆర్థికవ్యవస్థ పరిస్థితి సవ్యంగా లేదు. సగటు మనిషి కొనుగోలు సామర్థ్యం చాలా తక్కువగా ఉండడమే ఇందుకు ప్రధాన కారణం. గత మూడు సంవత్సరాలుగా వస్తుసేవల పన్ను నెలసరి వసూళ్ల రూ.1,00,000 కోట్లకు అటూ ఇటూగా ఉండడమే అందుకు నిదర్శనం. ఈ క్లిష్ట పరిస్థితిని అధిగమించేందుకు ఈ కింద సూచించిన చర్యలను ప్రభుత్వం తప్పకుండా తీసుకోవాలి. మౌలిక సదుపాయాల అభివృద్ధికి చేస్తున్న మదుపులలో గ్రామీణ రోడ్ల నిర్మాణానికి, మురికివాడలలో విద్యుత్‌సదుపాయాల కల్పనకు, చిన్న పట్టణాలలో ఉచిత వై-ఫై సదుపాయం సమకూర్చేందుకు ప్రాధాన్యమివ్వాలి. ఈ మెరుగైన సౌకర్యాల వల్ల సగటు పౌరులు తమ ఆదాయాలను పెంపొందించుకోగలుగుతారు. మార్కెట్ నుంచి వివిధ సరుకులను విరివిగా కొనుగోలు చేయగలుగుతారు. ఈ కొనుగోళ్ళతో డిమాండ్ అనివార్యంగా పెరుగుతుంది. చమురు ఉత్పత్తుల విక్రయాల నుంచి లభించిన ఆదాయాన్ని ప్రభుత్వోద్యోగుల బ్యాంకుఖాతాలకు కాకుండా సామాన్యమానవుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయాలి. ఆ రాబడిని ఇలా పేదల సంక్షేమాన్ని మెరుగుపరిచేందుకు వినియోగిస్తే చమురుపై ఎక్సైజ్ సుంకాన్ని మరింతగా పెంచినా సమర్థనీయమే అవుతుంది. సగటు పౌరుల కోసం సంపూర్ణంగా ఖర్చు పెడుతున్నప్పుడు లీటర్ పెట్రోల్ ధర రూ.150కి పెంచడం సైతం న్యాయోచితమే అవుతుంది.

# వైసీపీ ప్రభుత్వం దళిత వ్యతిరేక విధానాలను అవలంబిస్తోంది

**బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మేళం మధు బాబు**



నరసరావుపేట,ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: వైసీపీ ప్రభుత్వం వన్ ఆంధ్రప్రదేశ్లో దళిత వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు మేళం మధు బాబు అన్నారు. భారతీయ జనతా పార్టీ SC మోర్చ రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ పిలుపు మేరకు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ నిధులు మరియు ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కోసం నరసరావుపేట పట్టణం లోని ధర్నా చౌక్ వద్ద ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జిల్లా ఎస్సీ మోర్చ ఆధ్వర్యం లోనిరసన దీక్ష నిర్వహించారు. SC మోర్చ జిల్లా అధ్యక్షులు మేళం మధు బాబు ఆధ్వర్యం లో జరిగిన ఈ నిరసన దీక్ష లో ఎస్సీ మోర్చ సీనియర్ నాయకులు మెడికొండ సత్యానంద్ , దడబడ పుల్లయ్య , శామ్యూల్ , రత్న కుమారి , వివిధ నియోజక వర్గాల నుండి వచ్చిన తదితర ముఖ్య ఎస్సీ మోర్చ నాయకుల చేత భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పునుగుళ్ల రవి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గుడిపల్లి కృష్ణ మోహన్ , ఏలూరి శశి కుమార్ , జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ కామినేని హనుమంత్ రావు , చల్లా కోటేశ్వర రావు లు దీక్ష ను ప్రారంభింపచేశారు. ఈ సందర్భం గా ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు మేళం మధు బాబు మాట్లాడుతూ రోజు రాష్ట్రం లో అధికారం లో ఉన్నట్టువంటి వైసిపి ప్రభుత్వం పూర్తిగా దళిత వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నది అని అన్నారు.వైసిపి ఎన్నికల మేనిఫెస్టో అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి రాగానే ఇచ్చిన మాట తప్పి ఎస్సీ లని మోసం చేస్తున్నది అని ,ఎస్సీ కార్పొరేషన్ నిధులను పక్క దారి మళ్లించి కార్పొరేషన్ ను నిర్వీర్యం చేస్తున్నది అని,కార్పొరేషన్ ద్వారా ఎస్సీ లకు లబ్ది చేకూర్చే సుమారు 36 పథకాలను అమలు చేయకుండా ఎస్సీ లకి ఈ ప్రభుత్వం ద్రోహం చేస్తున్నది అన్నారు. ఎం ఎస్ ఎఫ్ డి సి , ఎన్ ఎస్ కె ఎఫ్ వంటి జాతీయ పథకాల నిధులను కూడా పక్క దరులకి మళ్లించి దళితులకు ద్రోహం చేస్తున్న వైసిపి ప్రభుత్వ విధానాలను భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఖండిస్తున్నది అని అన్నారు.ఎస్సీ మోర్చ సీనియర్ నాయకులు మెడికొండ సత్యానంద్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఈ దేశ రాజ్యాంగ అత్యున్నత పదివి ఇచ్చి ఎస్సీ లని గౌరవిస్తే , రాష్ట్రం లో ఉన్న వైసిపి ప్రభుత్వం మాత్రం %ఎ% ల హక్కులను ఆకాంక్షలు కాల రాస్తూ ద్రోహం చేస్తున్నది అని దుయ్యబట్టారు. వైసిపి ప్రభుత్వం వెంటనే ఈ దళిత వ్యతిరేక విధానాలను ఉపసంహరించు కావాలని, లేని పక్షంలో ఈ ఉద్యమం మరింత తీవ్ర తరం చేస్తాం అని ఈ సందర్భం గా ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పునుగుల్ల రవి శంకర్ నిమ్మరసం అందించి దీక్ష విరమింప జేయగా , పార్టీ నాయకులు అందరూ ర్యాలీ గా వెళ్లి ఆర్ డి ఓ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాకుమాను కోటేశ్వర రావు , అడపా గుర్నాథ్ రావు , తాడిపత్రి జయ రామి రెడ్డి , తన్నీరు రామారావు , జన్నాభాట్ల ఆదిత్య , నెమలి కంటి బ్రహ్మం , నేలపట్ల యెహాన్ రాజు , తిప్పగుడిసే సురేష్ , శంఖుల చంద్ర శేఖర్ , గురు స్వామి , పుల్లయ్య , రాజు , నాగరాజు , శివరాత్రి గంగాధర్ , మత్తయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



## శ్రీనాగ బంగారమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠను వైభవోపేతంగా జరిపించండి

**మంత్రి కొడాలి నానిని ఆహ్వానించిన అభివృద్ధి కమిటీ**

గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు 10: కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలోని వలివర్తిపాడు రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీనాగ బంగారమ్మ తల్లి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠా మహెూత్సవాలను వైభవోపేతంగా జరిపించాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ఆలయ అభివృద్ధి కమిటీకి సూచించారు. మంగళవారం గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని ఆలయ అభివృద్ధి కమిటీ ధర్మకర్తలు కోనా ఆదినారాయణ, కోనా మోహన్ బంగారు బాబు తదితరులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నానికి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వందేళ్ళ పూర్వం నుండి భక్తులచే పూజలందుకుంటున్న బంగారమ్మ తల్లి ఆలయాన్ని జీర్ణోద్ధారణ గావించామన్నారు. తొమ్మిది శుక్రవారాల పాటు తొమ్మిది ప్రదక్షిణలు చేసి అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పిస్తే ఎటువంటి కోరికైనా అమ్మవారు అనుగ్రహిస్తారని భక్తుల విశ్వాసమని తెలిపారు. ఈ నెల 27 వ తేదీ ఉదయం 7.47 గంటలకు యాషీక బ్రహ్మ శ్రీమాన్ చలమచర్ల మురళీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ నూతన విగ్రహ ప్రతిష్ఠా మహెూత్సవాలను వైభవోపేతంగా జరుపుతున్నామన్నారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన నిర్వహిస్తున్నట్టు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేత చుండి బాబి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచి సమీక్ష సమావేశం



వత్సవాయి ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి : డబ్బాకు పల్లి గ్రామంలో సచివాలయ ఉద్యోగులతో గ్రామ సర్పంచి సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో గ్రామంలోని ని ఆర్థిక వన రులపై మనము ఎటువంటి విధానాలను అవలం బిం చిలి గ్రామ పంచాయతీకి ఆదాయాన్ని ఎలా సమ కూ ర్చాలి సచివాలయ 12 శాఖలకు సంబంధించిన ఈ సమావేశంలో ఉద్యోగులు పాల్గొన్నారు వారు చేయా ల్సిన విధానాలన ప్రభుత్వ పథకాలను వారి యొక్క విధులను సర్పంచి సమీక్ష సమావేశంలో తెలుసుకొని వారికి సూచనలు తెలియజేశారు గ్రామంలోని ప్రజలు ఎటువంటి సమస్యలు పడకూడదు మనకంటూ స చివాలయం ఉంది అక్కడికి వెళ్తే పని అవుతుందనే నమ్మకాన్ని ప్రజలకు ఉద్యోగాలు కల్పించాలని ఈ స మావేశంలో సర్పంచ్ తెలియజేశారు హౌస్ టాక్స్ , వాటర్ టాక్సముఖ్యంగా ఎవరు ఎటువంటి పెండింగ్ లేకుండా కట్టించి గలిగితే ప్రజలకు ఎటువంటి సమ స్యలు లేకుండా ఊళ్ళో వాటర్ ని పారిశుద్ధ్యాన్ని రోడ్ల ను ఎప్పటికప్పుడు మనం పరీక్షించవచ్చు వీధి లైట్లు ప్రతి రోజు వెలిగే టట్లు చూడాలి అని గ్రామ సర్పంచి కోరారు.

## జాలిపూడిలో గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



ఏలూరు, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: ఏలూరు ఆగస్టు 10 పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు మండలం జాలిపూడి గ్రామంలో వాస్తవ్యులు ప్రముఖ పారిశ్రామిక వేత్త నెక్సెజెన్ అధినేత అడుసుమిల్లి వెంకట సుబ్రమణ్యం అడుసుమిల్లి చైతన్య ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సి ఆర్ రెడ్డి కాలేజ్ కి చెందిన ఎం ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు, విద్యార్థులు, మానవతా స్వచ్ఛంద సంస్థ సిబ్బంది ఎంబీఏ ఎస్ వి ప్రసాద్ డాక్టర్ బి ఎల్ ఎం డి ఎం భాష,బి శంకర్, సిబ్బంది గ్రామ సర్పంచి వీధి నవ్య ఉపసర్పంచ్ దాసరి నరసింహారావు వార్డ్ నెంబర్లు గ్రామ పెద్దలు కంటి శిబిరం లో సేవలందించారు ఈ శిబిరంలో కోవిడ్ నిబంధనలు పాటిస్తూ సుమారు 500 మందికి పైగా రోగులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారందరికీ ఉచితంగా ఆపరేషన్ నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు అదేవిధంగా కొంతమంది బాధితులకు ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరం మానవతా స్వచ్ఛంద సంస్థ వారు దగ్గరుండి వారి సేవలు అందించారు.

## నరసరావుపేట నియోజకవర్గంలో వనమహెూత్సవం కార్యక్రమం ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: ప్రకృతి, పచ్చదనం ఆరోగ్యం తో పాటు ప్రాణాలు సైతం కాపాడుతుంది ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక రెండో ,గ్రామీణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి స్టేషన్ ఎదుట మొక్కల నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల ఐదో తేదీ నుండి మొక్కల నాటే కార్యక్రమాన్నికి పూనుకున్నారు. ఆయాన ఆశయాలకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది అని అన్నారు.అలాగే మొక్కలు నటడమే కాదు వాటి సంరక్షణ కూడా చాలా ముఖ్యం అని ,నాటిన ప్రతి మొక్క బతికి విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే పచ్చదనం వల్ల దేశ ఉష్ణోగ్రతలు కూడా సమతుల్యం గాఉంటాయి అని ఆయన అన్నారు.కొన్ని దేశాల్లో అధికంగా చెట్లనీ నరకటం వల్ల అక్కడ వాతావరణం సరిగ్గా లేక ప్రజలు అనేక రకాలైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు అని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి విజయభాస్కర్, రాష్ట్ర షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఆషాబేగం ఖాజావలి ,రెండవ టౌన్ సి.ఐ వెంకట్రావు, యెస్.ఐ లు రబ్బానీ ఖాన్,సంధ్యారాణి, కె.విజయ్ కుమార్ అభిమానులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి:ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: యువత క్రీడల్లో రాణించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఆకాం క్షిం చారు. మంగళవారం జగ్గయ్యపేట పట్టణంలోని వారి స్వగృహంలో పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశా లలోని ఏసీఏకేడీసీఏ బీవీ సాగర్ క్రికెట్ క్లబ్ లో శిక్షణ పొందుతున్న నలుగురు క్రీడాకారులు పున్నం అనంత కార్తికేయ ( వికెట్ కీపర్ ), బి పవన్ ( బ్యాట్స్ మెన్ ), టి వరుణ్ సాత్విక్ ( బ్యాట్స్ మెన్ ), జి చంటి ( ఫాస్ట్ బౌలర్ ) కృష్ణాజిల్లా అండర్ - 19 క్రికెట్ జట్టుకు ఎంపి కయ్యారు. ఈ సందర్భంగా వారికి విమలాభాను ఫౌం డేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లను రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పంపిణీ చేశారు. ఆగస్టు 15 నుండి మంగళగిరి ఇంటర్ నేషనల్ స్టేడియంలో జరిగే సెంట్రల్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ లో కృష్ణాజిల్లా అండ ర్ - 19 క్రికెట్ జట్టు తరుపున ఈ క్రీడాకారులు పాల్గొన డం జరుగుతుందని క్రికెట్ కోచ్ నిమ్మల రాజేంద్రప్ర సా ద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట సి ఐ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా నిలుస్తా...

**నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు**




నరసరావుపేట, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: లిటిడిపి ఎదుగుదలకు నేడు కృషి చేస్తేనే రేపటికి భవిష్యత్తు ఉంటుందని నరసరావుపేట నియోజకవర్గం టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.నరసరావుపేట మండలం కొత్తపాలెం గ్రామంలో ఆయన సోమవారం సాయంత్రం పర్యటించారు.గ్రామానికి విచ్చేసిన ఆయనకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కార్యకర్తలు,నాయకులు పార్టీ అధికారంలో లేదని అధైర్యపడాల్సిన పని లేదన్నారు.పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా నిలుస్తునన్నారు.ఈ సందర్భంగా కార్యకర్తలకు తగు భరోసా కల్పించారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన రోజు నుంచి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తల పై అక్రమ కేసులు బనాయిస్తూ వారిని వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. ఏది ఏమైనప్పటికీ పార్టీ ఎదుగుదల ప్రతి ఒక్కరు సహకరించి ముందుకు పోవాలన్నారు.గ్రామ స్థాయిలో పార్టీ సాధారణ కార్యకర్తలకు ఎక్కడ అన్యాయం జరుగుతున్నా గ్రామ, మండల కమిటీలు వెంటనే స్పందించాలి అన్నారు. అలాగే ఇటీవల కాకాని, కేసనపల్లి గ్రామాలలో సంక్షేమ పథకాలు అందడం లేదని బాధితులు చదలవాడ దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో ఆయన స్థానిక ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి సదరు సమస్యపై అధికారుల ద్వారా ఆరా తీశారు. నిష్పక్షపాతంలో అధికారులు, పోలీసులు వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బండరుపల్లి విశేశ్వరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఘట్టినేని శ్రీనివాసరావు, గ్రామ నాయకులు ఎల్చూరి శ్రీనివాసరావు, ఘట్టినేని శ్రీనివాసరావు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పులిమి వెంకట్ రమిరెడ్డి,పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు కుమ్మేత కోటిరెడ్డి, నియోజకవర్గ యువత అధ్యక్షులు మెడబలిమి నవీన్,చల్లగుండ్ల హరిక్రిష్ణ, సాధినేని అంకమ్మ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఒకప్రాణం విలువ ఒక కుటుంబం:ఎస్సైదుర్గాప్రసాద్



జగ్గయ్యపేటఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: నియోజకవర్గంలోని చిల్లకల్లు పోలీసు స్టేషన్ పరిధిలోని నేష నల్ హైవే పై కృష్ణజిల్లాఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ అదేశాల నుసారం రొడ్డు ప్రమాద నివా రణ చర్యలలో భాగంగా ఒకే ఆటోలో దాదాపు 23 మంది మహిళ కూలీలు ప్ర యాణం చేస్తున్న విషయం గమనించి వారికి రొడ్డు భ ద్రతా నియమాలపై చిల్ల కల్లు సబ్ ఇన్స్పెక్టర్ దుర్గా ప్రసాద్ అవగాహన కల్పిం చారుఈసందర్భంగా ఎసై గారు మాట్లాడుతూ కరోనా తీవ్రమైన ప్రభావం చూపు తున్న సమయంలో మీరు ఒకే ఆటోలో ఇంతమంది ప్రయాణం చేయడం కరెక్ట్ కాదని, స్టీరింగ్ తిప్పడానికి కూడా అవకాశం లేకుండా మీరు ఆటోలో ఇంతమంది ప్రయాణం చేయడం ఏ మాత్రం భద్రత కాదని, కనీసం ఎదురు వచ్చే వాహ నాలు కూడా డ్రైవర్ కి కనబడ టం లేదని, ఒక ఆటో లో ఆర్టీసీ బస్సు మాదిరిగా 23 మంది ప్రయాణం చే యడం మీరు ఎంత అజాగ్రత్తగా ప్రయాణం చేస్తున్నా రో అర్థం చేసుకోవచ్చు అని, ఇటువంటి ప్రయాణం ఏ మాత్రం మంచిది కాదని ద యచేసి అర్థం చేసుకునిజా గ్రత్తగా ప్రయాణాలు చే యాలని,ప్రాణాలు విలువ తె లుసుకొని ప్రయాణాలు చేయడం ప్రతి ఒక్కరూ చే యాలని ఒకప్రాణం విలు వ ఒక కుటుంబం అని గు ర్తుం చుకోవాలని సూచిం చారు"

## మిస్డ్ కాల్తో ఇండియన్ ఎల్పీజీ కనెక్షన్




విజయవాడ,ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: ఎల్పీజీ కనెక్షన్ పొందాలనుకునే వారికి ఇండియన్ ఆయిల్ మిస్ట్ కాల్ సౌకర్యాన్ని ప్రవేశపెట్టినట్లు ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ ఎస్ఎం వైద్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిజిటల్ ఇండియాలో భాగంగా వినియోగదారుల సౌకర్యాలను మెరుగుపరిచే నిరంతర ప్రయత్నానికి అనుగుణంగా ఈ చర్య చేపట్టినట్లు పేర్కొన్నారు. కొత్త కనెక్షన్ పొందడానికి 8454955555 నెంబర్కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చన్నారు. ఎల్పీజీని వినియోగదారులకు సులభంగా చేరువ చేయడంలో మిస్డ్ కాల్ సౌకర్యం కీలక పాత్ర పోషిస్తుందన్న నమ్మకం ఉందన్నారు. వినియోగదారులు తమ ఎల్పీజీ రీఫిల్ కోసం భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్, ఇండియన్ ఆయిల్ వన్ యాప్ లేదా పోర్టల్ సీఎక్స్ ద్వారా చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇండియన్ ఆయిల్ డాట్ ఇన్, కస్టమర్లు వాట్సాప్ (7588888824), ఎస్ఎమ్ఎస్ ఐవీఆర్ఎస్(7718955555), అమెజాన్, పేటీఎం, ఛానెల్లలో అలెక్సా ద్వారా కూడా రీఫిల్ కోసం బుక్ చేసుకోవచ్చు, చెల్లించవచ్చన్నారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు



ఏలూరు, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: ఏలూరు లో వలు దొంగతనాలకు పాల్పడుతున్న ఒక వ్యక్తిని మంగళవారం ఉదయం అరెస్ట్ చేశామని ఏలూరు డి ఎస్ పి ఓ దిలీప్ కిరణ్ తెలిపారు.టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో డి ఎస్ పి దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి వివరాలు వెల్లడించారు.ఏలూరు లోని లక్ష్మివార పేట లో రామాలయం దగ్గర రేకుల షెడ్ లో నివాసం ఉంటున్న నాగిశెట్టి అనిల్ కుమార్ తన రేకుల షెడ్ లో దాచుకున్న బంగారు ఆభరణాలు పోయాయని డి 3/7/2021వతేదీన పిర్యాదు చేశాడు.ఈ ఫిర్యాదుపై కేసు నమోదుచేసి టూ టౌన్ సి ఐ ఆది ప్రసాద్ .ఎస్ ఐ ఎం ఆర్ కిషోర్ తమ సిబ్బందితో కలిసి లక్ష్మివారపేట లో జరిగిన దొంగతనం పై విచారణ చేశారు.ఈ విచారణలో గంబజార్ కు చెందిన ఎలగడ. గంగరాజు( 39) అనేవ్యక్తి ఈ చోరీకి పాల్పడి నట్టు నిర్ధారించారని డి ఎస్ పి దిలీప్ కిరణ్ చెప్పారు.ముద్దాయి గంగరాజు వద్దనుండి 29 గ్రాముల బంగారు నల్లపూసలతాడు.4 గ్రాముల బంగారు బుట్టలు.3 గ్రాముల ఉంగరం తో బాటు సుమారు 125 గ్రాముల వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నామని డి ఎస్ పి విలేకరులకు వివరించారు.సదరు ముద్దాయి పై ఏలూరు 1 టౌన్ 2 టౌన్ పోలీస్ స్టేషన్ లలో 4 ద్విచక్ర వాహనాలు అపహరించుకుపోయిన కేసులున్నాయి తెలిపారు.బంగారు వస్తువులు.4 ద్విచక్ర వాహనాల విలువ 2 లక్షల 90.వేల రూపాయలుంటుందన్నారు.ఏలూరు పరిసర గ్రామాలలో కొంత మంది ద్విచక్ర వాహన దారులు తమ వాహనాలకు హేండిల్ లాక్ వేయకుండా ఉండటం తో ఆ వాహనాలను టార్గెట్ చేసుకుని దొంగలు ఎత్తుకెళ్లిపోతున్నారని మీ వాహనాలు జాగ్రత్తగా ఉంచుకోవాల్సిన బాధ్యత మీ పై నే ఉందని గుర్తు చేశారు.ఈ కేసులో సహకరించిన పి సి లు సుకుమార్ .రాధాకృష్ణ లను డి ఎస్ పి దిలీప్ కిరణ్ అభినందించారు



## నంద్యాలలో జర్నలిస్ట్ కేశవ కుటుంబాన్ని ఆదుకోవాలి : జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘం

విజయవాడ, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: నంద్యాలలో హత్యకు గురియైన కేశవ్ కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలని జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది.సోమవారం లబ్బీపేటలో జర్నలిస్టులపై దాడిని నిరసిస్తూ కోవ్వొత్తులు వెలిగించి కోవిడ్ నిభంధనలను పాటిన్తు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడాతు జర్నలిస్ట్ కేశావ్ కుటుంబానికి 10లక్షల రుపాయలు ఇల్లు మంజురు చేయాలని సమాచార శాఖ మంత్రిని కోరారు.జర్నలిస్టులపై దాడి వ్యవస్థపై దాడి అని అన్నారు.సమాజంలో జరిగే అవినీతీపై సమరం సాగించే జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై నాన్ బెయిల్ కేసులు పెట్టాలని అన్నారు.తక్షణమే సమాచార శాఖా మంత్రి ఈ విషయన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి దాడులు చేసిన వారిని అరెస్టులు చేయాలని కోరారు.మీడియా స్వేచ్ఛను హరించే వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని కోరారు.విలేకరిపై దాడి చెసిన కానిస్టేబుల్ ను శాశ్వతంగా విధుల నుండి తోలగించాలని అన్నారు.మీడియా వ్యవస్థ రుపాన్ని చూస్తుందని సంఘ విద్రోహ శక్తుల వికృత రూపాలను సమాజానికి తెలిపి వారి ఆటకట్టించె శక్తి ఒక్క మిడియాకు మాత్రమే ఉందాన్నారు.అవినీతికి వ్యతిరేకంగా వార్తలు పెడితే వారు కక్షతో అనేక కేసులు పెడుతు దాడులు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘ అధ్యక్షులు ఎ.వి.వి.శ్రీనివాసరావు,ఉపాధ్యక్షలు అబ్దుల్ ఆలీం,పాలూరి రమేష్ రెడ్డి,సహయ కోశాధికారి కాకర్ల హరి,ఎగ్జిక్యూటివ్ మెంబర్ అద్దంకి సునీల్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎనర్జీ డ్రింక్ మాస్కులు పంపిణి చేసిన కోడూరు రెడ్ క్రాస్ సొసైటీ



కోడూరు,ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కోడూరు మండల పరిధిలోని మందపాకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి రోగులకు మందపాకల గ్రామ సచివాలయ సిబ్బందికి మాస్కులు ఎనర్జీ డ్రింక్స్ మంగళవారం కోడూరు మండలం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు పంపిణీ చేసారు. లింగారెడ్డిపాలెం గ్రామ సచివాలయం వద్ద గ్రామపంచాయతీ సర్పంచ్ యర్రం శెట్టి శ్రీ దుర్గ గారి చేతుల మీదగా సచివాలయ సిబ్బందికి కోడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని 2 , 3 సచివాలయాల్లో సిబ్బందికి కూడ మాస్కులు ఎనర్జీ డ్రింక్స్ అందజేయడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. కోడూరు మండలం రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వేజెండ్ల శ్రీనివాసరావు. విపత్తుల నిర్వహణ కమిటీ చైర్మన్ రేపల్లె యోగ ప్రకాష్, సభ్యులు జొన్నా రవిశంకర్, కొండవీటి సురేష్, పాల్గొన్నారు.

## భారతదేశం లో ఎక్కడా లేని విదంగా ఏపిలో దళి తులపై దాడులు:మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య



నందిగామ, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: తెలు గుదేశం పార్టీ ఆధ్వర్యంలో చలో విజయవాడ దళితుల ప్ర తిఘటన నిరసన ర్యాలీ కి వెళ్ళకుండా మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్యకి ముందస్తుగానే నోటీ సులు ఇచ్చిన పోలీసుల తీరును ఖండిస్తూ మంగళ వారం ఆమె తన కార్యాలయంలో మాట్లాడుతూరా జ్యాంగం దళితులకు కల్పించిన హక్కులను జగన్మో హన్ రెడ్డి కాలరాస్తున్నాడన్నారుదళితులపై జగన్ కు ఎందుకింత కక్షా?నిప్రశ్నించారుదళితులు, ఎస్టీలు, మై నారిటీ ఓట్లతోనే జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చాడుఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అని చెప్పి అధికా రంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రములో దళితుల పై దాడులు జరుగుతూనే ఉన్నాయిరాజ్యాంగంలో ఎన్నడూ కానీ విని ఎరుగని విధంగా దళితుల పైనే అట్రాసిటి కేసులు పెడుతున్నారు.మాస్క్ అడిగిన పా పానికి డాక్టర్ సుధాకర్ ని సమాజంలో పిచ్చివాడిగా చిత్రీకరించి చివరకు ఆయన చావుకు ఈ రాష్ట్ర ప్రభు త్వం కారణం కాలేదా?ఇసుక ట్రాక్టర్ పట్టించాడు అనే అక్కసుతో దళిత యువకుడికి శిరోముండనము చే యించి అతనిని నానా హింసలు పెట్టారురాష్ట్ర ప్రభు త్వం రోజు రోజు కు ప్రతిపక్షాన్ని అణచివేయాలని చే స్తున్న సిగ్గుమాలిన చర్యలకు తెలుగుదేశం పార్టీ అం తకు అంత ప్రతిఘటిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం తెలు సుకోవాలన్నారు.

## అబ్బురాజుపాలెంలో అక్రమ మైనింగ్‌పై ఆందోళన

అమరావతి,ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: తుళ్లూరు మండలంలోని అబ్బురాజుపాలెంలో అక్రమ మైనింగ్‌పై రాజధాని మహిళా రైతులు ఆందోళన చేపట్టారు. రాజధాని ప్రాంతంలో గత రెండు రోజుల క్రితం మైనింగ్ మాఫియా హల్ చల్ చేసింది. అయితే ఈ సంఘటనపై రాజధాని మహిళా రైతులు, దళిత జేఏసీ నాయకులు నిరసన తెలిపారు. మంగళవారం అక్రమ మైనింగ్ జరిగిన స్థలానికి పెద్ద ఎత్తున చేరుకొని ఆందోళన చేపట్టారు. అమరావతి ఆస్తులను కాపాడాలంటూ మహిళలు నినాదాలు చేశారు. కన్నతల్లి లాంటి మట్టిని దొంగిలించి అమ్ముకుంటున్నారని అక్రమార్కులపై మహిళా రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా చూస్తూ పట్టించుకోని పోలీసులపై అసహనం వ్యక్తం చేశారు.

# విజయవాడ గడ్డ పై గుర్తుండిపోయే వ్యక్తి తుర్లపాటి: మంత్రి పేర్ని నాని

విజయవాడ,,ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడలో చిరస్మరణీయంగా గుర్తుండిపోయే వ్యక్తి తుర్లపాటి కుటుంభరావు అని మంత్రి పేర్ని వెంకటరామయ్య (నాని) కొనియాడారు. ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ, కృష్ణ కళాభారతి, తెలుగు కళావాహిని, శ్రీ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ జర్నలిస్టు పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు 90 వ జయంతి వేడుకలను మంగళవారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమాచార, రవాణా శాఖా మంత్రి పేర్ని నాని, మధ్య నియోజకవర్గ శాసన సభ్యులు మల్లాది విష్ణు హాజరయ్యారు.తొలుత తుర్లపాటి కుటుంబరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ ప్రపంచం అంతా గుర్తుండి పోయే వ్యక్తి తుర్లపాటి అని, ఆయన జయంతి వేడుకలలో పాల్గొనడం తన అదృష్టమన్నారు.తన 14వ ఏటనే కలం పట్టిన మహనీయుడని, సుదీర్ఘకాలం విలేకరిగా రాణించటం ఎవరి వల్ల కాదని తెలిపారు.సమాజ హితం కోసం చిన్న పత్రికల నుంచి పెద్ద పత్రికల వరకు తన మార్కును కొనసాగించాడన్నారు. ఇటు రాజకీయాలలోను అటు సినిమాలతోను స్నేహ సంభంధాలు కొనసాగించిన మహనీయుడన్నారు.తుర్లపాటి జీవితంలో శత్రుత్వం లేని వ్యక్తి అని ఆయన అందరికి అజాత శత్రువని తెలిపారు. తుర్లపాటి భౌతికంగా దూరమయినా ఆయన సేవలు మరో 100ఏళ్ల వరకు చరిత్రలో ఉంటాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు అభిప్రాయం మేరకు తుర్లపాటి సేవలు గుర్తిండిపోయేవిధంగా ప్రభుత్వం తో చర్చలు జరిపి తుర్లపాటికి సముచిత స్థానం కల్పించేవిధంగా కృషిచేస్తామని భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే విష్ణు మాట్లాడుతూ విజయవాడకు వన్నె తెచ్చిన వ్యక్తి, విజయవాడ అంటే ముందుగా గుర్తువచ్చేది తుర్లపాటి అని కొనియాడారు.నీతి, నిజాయితీ, స్నేహశీలి కల్గిన వ్యక్తి తుర్లపాటి అని ఆయన లేని లోటు తీరనిలోటు అని అన్నారు.ఆయన 18వేల పైగా కార్యక్రమలాలలో ఉపన్యాసాలు ఇచ్చిన వ్యక్తి అని, తుర్లపాటికి సముచిత స్థానం కల్పించేందుకు ప్రభుత్వంతో సంప్రదింపలు జరిపేలా కృషిచేస్తామన్నారు.తొలుత ఐజేయు ఉపాధ్యక్షులు అంబటి ఆంజనేయులు మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు తుర్లపాటి ఎంతో కృషి చేసారని, ఆయన సేవలు మరువలేనివన్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పనిచేసి ప్రెస్ క్లబ్ కు వన్నెతెచ్చే విధంగా ఎన్నో సేవలు, పేరు ప్రఖ్యాతలు తెచ్చిన వ్యక్తి అని కొనియాడారు. ఆయనకు అందరు ముఖ్యమంత్రులతో, ప్రధాన మంత్రులతో పరిచయం ఉంది అని, వాళ్లకు ప్రజా సమస్యలను లేఖ రూపంలో పంపించేవారని గుర్తుచేశారు.



ప్రతి సాంస్కృతిక కార్యక్రమాలలో ఆయనే ఉండేవారని, సినిమా రంగంలో ప్రమోషన్లు కూడా ఆయన చేతుల మీద జరిగేవన్నారు.అందరితోను స్నేహశీలిగా ఉంటూ అందరి మన్నలను పొందిన వ్యక్తి తుర్లపాటి అని కితాబిచ్చారు.తదనంతరం మంత్రి పేర్ని నాని చేతులమీదుగా ప్రముఖ జర్నలిస్టులకు సన్మాన కార్యక్రమం జరిగింది. సన్మానం పొందిన వారిలో సాక్షి కౌండిన్య, విశాలాంధ్ర వెంకట రామయ్య, ఆంధ్రప్రభ హుస్సేన్, ఆంధ్రప్రభ ఎమ్.జి.కే రాజు,ఆంధ్రభూమి చలపతిరావు తదితరులు ఉన్నారు.కార్యక్రమంలో సభాధ్యక్షులు ఆంధ్రఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు గోళ్ళనారాయణ రావు, నిర్వాహకులు చింతకాయల చిట్టిబాబు,కృష్ణ కళాభారతి అధ్యక్షులు కొప్పవరపు బలరాం కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.


## గంజాయి మత్తులో జీవితాలు అంధకారం చేసుకో వద్దు: డిఎస్‌పిజి నాగేశ్వరరెడ్డి

### విద్యార్థులు, యువతే లక్ష్యంగా పెద్ద ఎత్తున సాగు తున్న వ్యాపారం



కంచికచర్ల, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: కంచికచర్ల పరిసర ప్రాంతాలలో తరచూ గంజాయి పట్టుబడటం, కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది.గం జాయికి బానిసలుగా మారుతున్న వారిలో యువతే అధిక శాతం ఉండటం ఆందోళన కలిగిస్తోంది. చాలా మంది మత్తులో పడి జీవితాలను నాశనం చేసుకుం టున్నారు. గంజాయి రవాణా చేసేవారిలోనూ ఎక్కు వగా యువతే ఉండటం గమనార్హం. ఈక్రమంలోనే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. మ హిళలపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నట్లు పోలీసు గణాంకాలు చెబుతున్నాయి.పోలీసులు ఎక్కడికక్కడ నిఘా ఏర్పాటు చేసి, చర్యలు తీసుకుంటున్నా అడ్డు కట్ట పడటం లేదు. లాక్‌డౌన్ సమయంలో వీటి సరఫ రా మరింత పెరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి. మ త్తు పదార్థాలు తీసుకోవడం ద్వారా జరిగే నష్టాలను వివరిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. కానీ పిల్లలకు ఆది గురువులు అమ్మానాన్నలే. పిల్లల లో వస్తున్న శారీరక మానసిక మార్పులను తల్లిదం డ్రులు క్షుణ్ణంగా తెలుసుకోవాలి. విపరీతమైన కోపం ప్రదర్శిస్తున్న సమయంలో మరింత నిఘాఅవసరం .కళ్లు మత్తుగా వుండడం, పెదిమలు పొడిబారి పో వడం, దిగులుగా వుండడం, నలుగురితో కలవడానికి ఇష్టపడక పోవడం, ఇంటికి ఆలస్యంగా రావడం ఇ లాంటి లక్షణాలు తమ పిల్లలలో కనబడితే తల్లిదం డ్రులు ఏ మాత్రం అలక్ష్యం చేయక, వారిని వైద్యుల వ ద్దకు కౌన్సిలింగ్‌కు తీసుకుని వెళ్లాలి. కానీ, చాలా మం ది తల్లిదండ్రులు ఆ పనిచెయ్యరు. సిగరెట్ లలో గం జాయి నింపి పొగ త్రాగడం, ప్లాస్టిక్ బాటిల్ లో గంజాయిపొడి వేసి కొబ్బరి పీచు మండించడం ద్వారా వ చ్చే పొగ సేవించడం వంటి రకరకాల పద్ధతులు వారికి వివరిస్తూ కొందరు యువకులను మత్తు లోనికి దిం చుతున్నారు.ఏ పద్ధతిలో గంజాయి వాడినా అది ఆరోగ్యానికి హానికరమే. వీటిని వినియోగించడం వల్ల 14 రకాల కేన్సర్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. లివర్, గొంతు కేన్సర్లు రావచ్చు.వీటికి అలవాటుపడ్డ వారు డబ్బు కోసం మొదట్లో అప్పులు చేస్తారు. ఆ తర్వాత చో రీలు, హత్యలకు సైతం వెనుకాడరు. కొంతమంది ఆత్మహత్యలు చేసుకుంటారు. ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలు ఆన్లైన్ క్లాసులు వరకే సెల్ ఫోన్లను అందుబా టులో ఉంచి తరువాత ఏదో ఒక పనిలో వారు నిమ గ్నమయ్యేలా తల్లిదండ్రులు మార్గనిర్దేశం చేయాలి .త్వరలో విద్యాసంస్థలు తిరిగి ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రధానాచార్యులు,అధ్యాపకులు విద్యా ర్థుల నడవడికపై దృష్టి సారించాలి. వారు మత్తుకు బానిసలవకుండా చూడాలి. అలవాటుపడినట్లు గు ర్తిస్తే వెంటనే తల్లిదండ్రులకు సమాచారమిచ్చి కౌన్సె లింగ్ చేయాలి. విద్యార్థులనే లక్ష్యంగా చేసుకొని గం జాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయాలు కాలేజీల పరిసరాల్లో గుర్తిస్తే సమాచారమివ్వండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాము. గంజాయికి అలవాటు పడిన విద్యార్థులు, యువకులు మారేందుకు కౌన్సిలింగ్ సెంటర్లకు వెళ్లేందుకు ఆర్థిక సహాయం అందజేస్తాము. గంజాయి వంటి మత్తు పదార్థాలు నిల్వచేయడం, ఉపయోగించడం, రవాణా చేయడం, విక్రయించడం చట్టరీత్యా నేరం అటువంటి వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి జై లుకు పంపించాలి ఉంటుంది. భారత్‌లో 10 నుంచి 24 ఏళ్లలోపు వారి సంఖ్య సుమారు 36.5 కోట్లు. భా రతదేశ భవిష్యత్తు యువకులు చేతిలోనే ఉంది. యు వకుల జీవితం మత్తుకు అలవాటుపడి అంద కార మైతే దేశ భవిష్యత్తు ప్రశ్నార్ధకం అవుతుంది. స్వామి వివేకానంద కోరుకున్నట్టుగా ఇనుప కండరాలు, ఉ క్కు నరాలతో' యువత వర్ధిల్లాలంటే గంజాయి వంటి మత్తు మహమ్మారిని సమాజం నుంచి తరిమికొట్టాల ని డిఎస్పీ నాగేశ్వరరెడ్డి చూచించారు.

## నది కాదు.. మడికి రోడ్డు



ఆలమూరు ప్రజా పాలన ప్రతినిధి : చిన్నపాటి వర్షం వస్తే చాలు ఆ రోడ్డు ముంపుకు గురై మోకాళ్లలోతు నీరు నిలబడి ఉంటుంది. ఆ రోడ్డు పై ప్రయాణించాలంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడింది. వివరాల్లోకి వెళితే తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం మడికి జాతీయ రహదారి నుండి కడియం మండలం వీరవరం వరకు గల మూడున్నర కిలోమీటర్ల దూరం గల ఆర్అండ్బీ రోడ్డుకు ఇరు వైపులా ఆక్రమణలకు గురి అవ్వడంతో వర్షపునీరు వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో వర్షం కురిసిన సమయంలో నీరు ఇలా నిల్వ ఉండిపోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయితీ అధికారులు ఆక్రమణలు ఆపేందుకు ఎంత ప్రయత్నించినా స్థానిక రాజకీయ పలుకుబడి ముందు వీరి ఆదేశాలు ఎందుకు పని చెయడంలేదు. అలాగే ఈ రోడ్డును నిర్మించి దశాబ్ద కాలం అయినా కనీసం మరమ్మత్తులు కూడా చేపట్టకపోవడంతో గ్రామ ప్రజలతో పాటు ఆ రోడ్డుపై ప్రయాణించే వాహన చోదకులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై మండల అధికారులు కనీస మరమ్మతులు లాంటి చర్యలు చేపట్టి గ్రామంలోకి వెళ్లేందుకు కనీసం కాలిబాట దారైన చూపించాలని మహా ప్రభువు మడికి గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ యధావిధిగా కొనసాగించాలి




నందిగామ, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రభు త్వం ఇచ్చిన సర్క్యులర్ వెంటనే వెనక్కి తీసుకోవా లనీ కోరుతూ కెవిఆర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నాయ కులునిరశన చేశారుఎయిడెడ్ విద్యాసంస్థలు ప్రవేటు పరంచేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తాంమని ఎ స్ఎఫ్ఐ నందిగామ మండల కార్యదర్శి గోపి నాయక్ డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎయిడెడ్ డిగ్రీ, వి ద్యాసంస్థల్లో అడ్మిషన్ల ప్రక్రియ నిలిపివేయాలని నిరశ న చేశారుసందర్భంగా ఎస్ఎఫ్ఐ నందిగామ మండల కార్యదర్శి గోపి నాయక్ మాట్లాడుతూ ఎయిడెడ్ వి ద్యాసంస్థలు స్వాతంత్ర్యనికి ముందు నుండి పేద వి ద్యార్థులకు విద్యను అందించాలనే లక్ష్యంతో నడు స్తున్నాయని వాటి లక్ష్యాన్ని దెబ్బతీసే విధంగా నిర్ణ యాలు ఉన్నాయని, ఎయిడెడ్ కళాశాలలను ప్రయి వేటుపరం చెయ్యడానికి రాష్ట్ర ప్రభుత్వం ముంద డు గు వేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఎయిడెడ్ విద్యా సంస్థల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని, మరియు ప్రభుత్వం వెంటనే ఎయిడెడ్ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియను కొనసాగించకపోతే రాష్ట్ర వ్యా ప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఎ యిడెడ్ విద్యాసంస్థలు నిర్వీర్యం చేసే జీవో నెంబర్ 35 రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యా ర్థుల భవిష్యత్తు కాపాడాలని కోరారు. ప్రభుత్వం కక్షపూరితంగా ఎయిడెడ్ విద్యాసంస్థల యాజమా న్యాల పై ఒత్తిడి తీసుకువచ్చి ప్రభుత్వం అనుకూలం గా వ్యవహరించకపోతే మీపై కఠిన చర్యలు ఉంటా యని బెదిరించడం జరుగుతుందని అన్నారు. అన్ని ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలో యధావిధిగా అడ్మిషన్లు ప్రక్రియ చేపట్టకపోతే అన్ని జిల్లాల్లో ఆందోళన చేప డతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చందర్లపాడు మండల కార్యదర్శి రవి, ప్ర సన్న, ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు, తదిత రులు పాల్గొన్నారు.

## ఎరువులు, విత్తన దుకాణాలపై ప్రత్యేక స్క్వాడ్ తనిఖీలు



కంచికచర్ల, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని పలు ఎరువులు, పురుగుల మందుల, విత్తనాల షాపులలో సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివా సరావు మరియు మండల వ్యవసాయ అధికారి రెం టపల్లి సురేష్ మంగళవారం తనిఖీలు నిర్వహిం చా రు. కంచికచర్ల పట్టణంలో ఐదు షాపులలో తనిఖీలు నిర్వహించి లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్ లు తనిఖీ చేశా రు.గోడౌన్ లు పరిశీలించారు. మూడు షాపుల్లో రికా ర్డులు సక్రమంగా లేవని, ఉన్న స్టాకుకు రికార్డుల్లో చూ పిన లెక్కలకు తేడాలు ఉన్నట్లు అధికారులు గుర్తించా రు. ఫారం “%ూ%” పత్రాలు లేని కారణంగా ఎరువుల ని యంత్రణ ఆర్డర్, 1985 మరియు విత్తన చట్టం, 196 6 ప్రకారం రూ.5లక్షలు విలువైన ఎరువులు, రూ.477 00/- విలువ గల వివిధ రకాల విత్తనాలను విక్రయా లు జరుపకూడదని స్టాప్‌సేల్(అమ్మకాలు) నిషేదిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఎరువుల డీలర్లుఎమ్మార్పీ కి మించి అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.దేశానికి అన్నం పెట్టే రైతును మోసం చే యవద్దని వ్యాపారులను కోరారు. రైతులు మండలం లో ఎవరైన నకిలీ విత్తనాలు అమ్మినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు లైసెన్స్ రద్దు చేసి షాప్ సీజ్ చేయబడుతుందని హెచ్చరించారు. మండలంలో నిత్యం అందుబాటులో ఉంటామని, ఎ వరిమీదనైన అనుమానం వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని మండల ప్రజలను కోరారు. విత్తనాలు కొ నుగోలు చేసిన రైతులు తప్పని సరిగా బిల్లులు తీసు కోవాలని సూచించారు.



## జనసేన ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

వేటపాలెం, ఆగష్టు 10 (ప్రజాపాలన ప్రతినిధి): పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి 66వ జన్మదిన వారోత్సవాల సందర్భంగా వేటపాలెంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఉగ్గిరాల మార్కండేయులు చిరంజీవి యువత, జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్గిరాల మాట్లాడుతూ మెగా సైనికులు 40 మందికి పైగా రక్తదానం చేసి ఎంతో మందికి స్ఫూర్తి దాయకంగా నిలిచారన్నారు. రక్తదానంతో అత్యవసర పరిస్థితిలోని రోగికి, ప్రమాద ఘటనల్లో గాయపడిన వారికి సకాలంలో రక్తం అందించడం ద్వారా వారిని బతికించవచ్చన్నారు. అనంతరం చీరాల బ్లడ్ బ్యాంక్ ఇన్ చార్జ్ డాక్టర్ సుభాషిని మాట్లడుతూ వైద్య పరిక్షలు చేసిన తరువాత సాధారణంగా ఒక వ్యక్తి నుండి. 300 మిల్లీలీటర్ల రక్తాన్ని సేకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిబిరానికి జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు అడుసుమల్లి వెంకటరావు, ఒంగోలు పట్టణ అధ్యక్షులు రాజేష్, 99 టీం ఏడుకొండలు, రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు మామిడాల శ్రీనివాసరావు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గూడూరు శివరామప్రసాద్, చీరాల పట్టణ నాయకులు ఆనుమకొండ కిషోర్, చిరంజీవి యువత జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



**ఏలూరు, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: దెందులూరు నియోజకవర్గం శాసనసభ్యులు కోటార్ అబ్బయ్య చౌదరి వెంటనే స్పందించి పెదపాడు మండలం, కలపర్రులో రైతులు సాగు నీటికి ఇబ్బంది పడుతున్నామని చెప్పగానే, వెంటనే స్పందించి రెండు కొత్త మోటార్లు పెట్టించి చేసి పుష్కలంగా నీటిని ఏర్పాటు ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి.. తమ సమన్యను తక్షణమే పరిష్కరించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్న రైతన్నలు.**

## రాయపాటి పురుషోత్తం జన్మదిన వేడుకలు..



సత్తెనపల్లి, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: సత్తెనపల్లి నియోజకవర్గ వైకాపా సీనియర్ నాయకులు, అంబటి రాంబాబు గారి ప్రధాన అనుచరులు, ట్రబుల్ షూటర్, మృదు స్వభావి, రాయపాటి పురుషోత్తం గారి జన్మదిన వేడుకలులి ఈ రోజు సత్తెనపల్లి పట్టణం లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా సత్తెనపల్లి శాసన సభ్యులు లిశ్రీ అంబటి రాంబాబు గారులి, శాసన మండలి సభ్యులు శ్రీ లిడొక్కా మాణిక్య వరప్రసాద్ గారులి, గుంటూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ లిశ్రీ బాల వజ్ర బాబులి గారు, వైకాపా రాష్ట్ర కార్యదర్శి లినిమ్మకాయల రాజా నారాయణలి గారు, గుంటూరు మాజీ డిప్యూటీ మేయర్ తాటిశెట్టి మురళి మోహన్ గారు, మున్సిపల్ చైర్మన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి సాంబశివరావు గారు, సీనియర్ నాయకులు బాసు లింగారెడ్డి గారు, రైతు సంఘం జిల్లా సలహాదారులు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి గారు, కౌన్సిలర్ అచ్యుత శివ ప్రసాద్ గారు, సీనియర్ నాయకులు మర్రి సుబ్బారెడ్డి గారు, మామిడి రాము గారు, కొత్త చిన్నపరెడ్డి గారు, తోట లక్ష్మీనారాయణ గారు, తాళ్లూరి మోహన్ బాబు గారు, చిలకా జయపాల్ గారు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..

## పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎన్నిక



ఇబ్రహీంపట్నం, ప్రజాపాలన ప్రతినిధి: దైవ సేవకులు క్రీస్తు మార్గాన్ని అనుసరించి సమాజానికి సేవ చేయాలని రెవరెండ్ డాక్టర్ జోసెఫ్ మురాల అన్నారు. ఇబ్రహీంపట్నంలోని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ లో మంగళవారం పాస్టర్స్ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రజల క్షేమం, ప్రధానులు, ముఖ్యమంత్రులు, ప్రభుత్వాల కోసం, భయంకరమైన కరోనా నుంచి భారత దేశాన్ని, ప్రపంచ దేశాలను దేవుడు రక్షించాలని అనుదినం ప్రార్థించాలన్నారు. అనంతరం కొండపల్లి, ఇబ్రహీంపట్నం పరిసర గ్రామాల దైవజనులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్యామ్ సుందర్, ఉపాధ్యక్షుడిగా బూరుగ, కార్యదర్శిగా ఇమ్మానియేల్, సహాయ కార్యదర్శిగా అబ్రహాం, కోశాధికారిగా యదీద్యా, ప్రధాన సలహాదారులుగా రాజేంద్ర ప్రసాద్, ఏశావు కుమార్ ఎన్నికయ్యారు.

# బలహీన వర్గాల వెన్ను విరిచిన వ్యక్తి బోండా ఉమా: వైసిపి నాయకులు




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: బీసీలకు ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని.. కానీ గత చంద్రబాబు ప్రభుత్వం బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిందని వైఎస్సార్ సీపీ నాయకులు ఉమ్మడి వెంకట్రావ్, యర్రగొర్ల శ్రీరాములు, ఇసరపు రాజా రమేష్, బంకా భాస్కర్, అంగిరేకుల నాగేశ్వరరావు అన్నారు. ఆంధ్రప్రభ కాలనీలోని కార్పొరేటర్ శ్రీమతి ఉమ్మడి రమాదేవి కార్యాలయంలో మంగళవారం నాడు వారు విలేకర్ల సమావేశం నిర్వహించారు. బీసీలంటే వెనుకబడిన తరగతులు కాదు.. వెన్నెముక కులాలని చాటిన వ్యక్తి గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని చెప్పుకొచ్చారు. ఆయన స్ఫూర్తితో సెంట్రల్ నియోజకవర్గంలో 21 స్థానాలకు గానూ.. 5 స్థానాలలో కార్పొరేటర్లుగా యాదవులకు అవకాశం కల్పించిన వ్యక్తి మల్లాది విష్ణు గారని వ్యాఖ్యానించారు. బోండా ఉమా రాజకీయ జీవితంలో బీసీలకు మరీ ముఖ్యంగా యాదవులకు ఏనాడైనా రాజకీయ ప్రాధాన్యతను కల్పించారా..? అని సూటిగా ప్రశ్నించారు. మల్లాది విష్ణు గారు బలహీన వర్గాలకు చెందిన కుమ్మర్లు, యాదవులు, ముదిరాజ్ లు, పద్మశాలీలు.. ఇలా అన్ని కులాల వారందరికీ రాజకీయ ప్రాధాన్యతను కల్పించారని.. మున్సిపల్ ఎన్నికలలోనూ సముచిత స్థానాన్ని కల్పించడం జరిగిందన్నారు. కానీ డిప్యూటీ మేయర్ పదవిని యాదవులకు ఇస్తే అడ్డం పడి నానా యాగీ చేసింది మీరు కాదా..? అని సూటిగా ప్రశ్నించారు. 30వ డివిజన్ లో యాదవ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి పోటీ చేయడానికి ముందుకు వస్తే.. మీ సొంత మనుషులను పోటీ పెట్టి మరీ ఓడించింది మర్చిపోయారా..? అని గుర్తుచేశారు. 27వ డివిజన్ లో యాదవులకు ఏకంగా టిక్కెట్ రాకుండా అడ్డుపడింది మీరు కాదా..? అని ప్రశ్నించారు. ఐదేళ్ల పాటు మొద్దనిద్రపోయి.. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో ప్రజలను మభ్యపెట్టడానికి మీరు పన్నిన కుట్రలు, చేసిన అబద్ధపు వాగ్దానాలు అన్నీ ఇన్నీ కావు. ఎన్నికలకు 4 నెలల ముందు దొంగ జీవోలను తీసుకొచ్చి స్థలాలు లేకుండానే కమ్యూనిటీ హాల్స్ పేరుతో నియోజకవర్గ ప్రజలను మోసగించే ప్రయత్నం చేసింది వాస్తవం కాదా..? 2014లో శాసనసభ్యుడిగా ఎన్నికైన బోండా ఉమామహేశ్వరరావుకి సెప్టెంబర్ 17, 2018 వరకు కాపుల కోసం కళ్యాణ మండపం నిర్మించాలనే ఆలోచన ఎందుకు రాలేదో సమాధానం చెప్పాలన్నారు. డిసెంబర్ 9, 2018 వరకు వైశ్య సామాజికవర్గానికి ఒక దేవాలయాన్ని నిర్మించాలనే ఆలోచన ఎందుకు రాలేదో..? జవాబివ్వాలన్నారు. నియోజకవర్గం మొత్తం మీద కనీసం రూ. 40 కోట్ల ప్రగతి చూపగలిగినా.. తామంతా రాజకీయ సన్యాసం తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని బహిరంగ సవాల్ విసిరారు. గడిచిన రెండేళ్లల్లో నియోజకవర్గ ప్రజలకు దాదాపు రూ. 120 కోట్ల సంక్షేమాన్ని అందించడం జరిగిందన్నారు. దీనిపై ఎక్కడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. గత ఐదేళ్ల టీడీపీ దుష్ట పాలనలో మీ దౌర్జన్యాలకు, దుర్మార్గాలకు, కబ్జాల పర్వాలకు బలైన కుటుంబాల గూర్చి కూడా బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వంపైనా, గౌరవ స్థానిక శాసనసభ్యులు మల్లాది విష్ణు పైనా ఇకనైనా మీ దుష్ట, నీచ రాజకీయాలను మానుకోవాలని.. లేనిపక్షాన నియోజకవర్గ ప్రజలంతా ఏకమై మిమ్ములను తరిమితరిమి కొడతారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

## నల్ల చట్టాలకు వ్యతిరేకంగా.. ఉద్యమాలు తప్పనిసరి: డాక్టర్ రాజారావు



పొన్నూరు, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ భావ ప్రకటనా స్వేచ్ఛ కు భంగం కలిగించే నల్ల చట్టాల కు వ్యతిరేకంగా ఉద్యమాలను ముందుకు తీసుకుని రావాల్సిన అవసరం ఏర్పడిందని ప్రజలు ప్రజాస్వామిక వాదులు భాగస్వామ్యం కావాలని ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ టి.రాజారావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మానవ హక్కుల వేదిక కార్యాలయంలో పలు ప్రజాసంఘాలు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కులనిర్మూలనా పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు దుడ్డు ప్రభాకర్ అక్రమ అరెస్టు కు నిరసనగా పొన్నూరు లో ప్రదర్శన చేసిన 16 మంది ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలను అర్బన్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ బెయిలు మీద విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ తీసుకుని వచ్చిన నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఆయా ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డాక్టర్ రాజారావు తో పాటు మానవ హక్కుల జిల్లా కన్వీనర్ సీనియర్ న్యాయవాది జి.ఎస్.రాయలు, కులనిర్మూలానా పోరాట సమితి రాష్ట్ర నాయకులు కె.కృష్ణ, తోడేటి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ఆరేటి రామారావు, గుడిసెవాసుల సంఘం అధ్యక్షుడు బలగాని వెంకటేశ్వర్లు, గుడిసెవాసుల సంఘం అధ్యక్షుడు బలగాని వెంకటేశ్వర్లు, పిడీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు టి. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సివేంద్ర మోహన్ డివిజనల్ రైల్వే మేనేజర్ గా బాధ్యతలు



విజయవాడ, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: నూతన డివిజనల్ రైల్వే మేనేజర్ గా బాధ్యత లు తీసుకున్న సివేంద్ర మోహన్. ఇప్పటి వరకు భాధ్యతలు నిర్వహించిన శ్రీనివాస్ ధక్షన మధ్య రైల్వే కార్యలయం లో బుధవారం రిపోర్ట్ చేయనున్నారు. ఔ సందర్భంగా భాధ్యతలు తీసుకుంటున్న కొత్త డి.ఆర్.ఎం కు శ్రీనివాస్ భాధ్యతలును మంగళవారం భాధ్యతలు అప్పగించారు.

## పద్మ అవార్డుల ప్రాముఖ్యతే వై.ఎస్.ఆర్. జీవిత సాఫల్య అవార్డులకు ఉంది

**అవార్డుగ్రహీతల పట్ల అత్యంత మర్యాదగా ప్రవర్తించాలి : లయజినింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ జె.నివాస్ ఆదేశాలు**



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి ఆగష్టు, 10 : జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పద్మ అవార్డులకు ఎంతటి ప్రాముఖ్యత ఉందో అదే తరహాలో రాష్ట్ర ప్రభుత్వం బహూకరించే వై.ఎస్.ఆర్. జీవిత సాఫల్య అవార్డులకూ ఉందని జిల్లా కలెక్టర్ జె. నివాస్ చెప్పారు. మంగళవారం స్థానిక ఇరిగేషన్ కాంపౌండ్ లో ఉన్న రైతు శిక్షణ కేంద్రంలో వై.ఎస్.ఆర్. జీవిత సాఫల్య అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమ నిర్వహణకు నియమించబడిన లయజినింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవార్డుగ్రహీతలైన అతిధులకు గౌరవ మర్యాదలకు ఏ మాత్రం లోటు రాకుండా చూసుకోవలసిన బాధ్యత లయజినింగ్ అధికారులదేనన్నారు. అతిథులతో మాట్లాడి, ఆయా జిల్లాల లయజినింగ్ అధికారులతో సంప్రతించి, అవార్డు గ్రహీతలు ఎప్పుడు ఏ సమయంలో వస్తారో కనుక్కోవాలన్నారు రాష్ట్రం లోని షుమారు 6 కోట్ల జనాభాలో 8 రంగాలలో కేవలం 62 మందిని మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం వై.ఎస్.ఆర్. జీవిత సాఫల్య అవార్డుల కోసం ఎంపిక చేసిందన్నారు. స్థానిక నోవాటెల్ హొటల్ లో అతిధులకు బస ఏర్పాటు చేశామన్నారు. వారు వచ్చే సమయానికి అతిధి మర్యాదలతో స్వాగతం పలకాలన్నారు. అనంతరం మరుసటిరోజు 13వ తేదీన జరిగే అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఉదయం 10 గంటలలోపు అవార్డుగ్రహీతలు వారికీ కేటాయించిన సీట్లలో ఆసీనులయ్యేలా చూడాలన్నారు. ముందుగానే డ్యూటీ పాసులు, అతిథులకు ఎంట్రీ పాసులు పొందాలన్నారు. అవార్డీలతోపాటు కేవలం ఇద్దరు వ్యక్తులకు మాత్రమే ప్రవేశం ఉంటుందని ఆయన చెప్పారు. 13వ తేదీ ఉదయం 11 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమానికి వస్తారన్నారు. అవార్డీలందరికి ప్రత్యేకంగా ఫోటోలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందని, ఆ ఫోటోలను తిరిగి వారి జిల్లాలకు పంపించే ఏర్పాటు చేస్తామన్నారు. అందువల్ల సెల్ఫీలు, ఇతర ఫోటోలు అనుమతించరని కలెక్టర్ చెప్పారు. వేదిక మీదకు అవార్డీ ఒక్కరే రావాలని చెప్పారు. ఆ సమయంలో వారు చేసిన సేవలపై ఒక నిముషంపాటు వీడియో రూపంలో చిత్ర ప్రదర్శన జరుగుతుందన్నారు. అవార్డు ప్రధానోత్సవం పూర్తి అయిన తరువాత ముఖ్యమంత్రితో గ్రూప్ ఫోటో కూడా ఉంటుందన్నారు. అవార్డీలకు మెడల్, విగ్రహం, ప్రశంసాపత్రం అందజేస్తారని, అవి అతిదులనుండి లయజినింగ్ అధికారులు స్వీకరించి వారి వాహనాలలో చేర్చాలన్నారు. అనంతరం అవార్డుగ్రహీతలు సాయంత్రం 4 గంటలకు ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న దుర్గమ్మ ఆశీస్సులు కూడా తీసుకోవచ్చన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ కమీషనర్ వి. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ నగరంలోని రహదారులను విద్యుత్ కాంతులతో అందంగా అలంకరిస్తున్నామన్నారు. కార్యక్రమానికి వచ్చే అతిథులకు ఆహ్వానం పలుకుతూ బ్యానెర్లు ఏర్పాటు చేస్తామన్నారు. అవార్డీలు వచ్చి కూర్చునే టేబుళ్ల వద్ద ఒక మంత్రి, అవార్డీ, అవార్డీలతో వచ్చే ఇద్దరికీ సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొనే అవార్డీలకు ఆయా జిల్లాల లయజినింగ్ అధికారులతో మాట్లాడి మెడికల్ బృందాలు వారి ఇళ్లకు పంపించి కరోనా టెస్ట్ లు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్ (రెవిన్యూ) డా. కె.మాధవీలత, జాయింట్ కలెక్టర్ (ఆసరా )కె. మోహన్ కుమార్, సబ్ కలెక్టర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, .జిల్లా రెవిన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, పాల్గొన్నారు.

## కొటికలపూడిలో జగనన్న పచ్చ తోరణం



ఇబ్రహీంపట్నం, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: జగనన్న పచ్చతోరణం – వన మహోత్సవంలో భాగంగా కొటికలపూడిలో రెండు కిలోమీటర్ల మేర సర్పంచ్ రెంటపల్లి నాగరాజు (డాన్) మంగళవారం 400 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలను సంరక్షించాలన్నారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రజలందరి సహకారంతోనే ఇది సాధ్యమన్నారు. అనంతరం 120 మంది కొవిడ్ బాధితులకు వరల్డ్ విజన్ వారి సహాయ సహకారాలతో నాల్గవ విడత నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. వరల్డ్ విజన్ సేవలను సర్పంచ్ కొనియాడారు. కార్యక్రమంలో వరల్డ్ విజన్ కో – ఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సిహెచ్.కోటయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నాజర్ జన్మదిన వేడుకలు



పొన్నూరు, ఆగష్టు 10, ప్రజాపాలన ప్రతినిధి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నేత పొన్నూరు మైనార్టీ నాయకుడు షేక్ నాజర్ జన్మదిన వేడుకలు మంగళవారం పొన్నూరు పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక అమ్మ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ప్రత్యేకంగా నాజర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలువురు వైకాపా స్థానిక నాయకులు ఆయన్ని ఘనంగా అభినందించారు. పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి వైకాపా అభివృద్ధికి నాజర్ చేస్తున్న సేవలను కొనియాడారు.

## యాక్ట్ ఫైబర్ నెట్ మూడువేలకు పైగా పబ్లిక్ వై-ఫై హాట్ స్పాట్లు





నెల్లూరు, ప్రజాపాలన ప్రతినిధి : వై–ఫై ప్రాజెక్టులో భాగంగా యాక్ట్ ఫైబర్ నెట్ భాగస్వామ్యంతో 'డిజిటల్ తెలంగాణ'ను మరింత వేగవంతం చేసే ప్రయత్నంలో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్లో బుధవారం మూడువేలకు పైగా పబ్లిక్ వై–ఫై హాట్ స్పాట్ లను ప్రారంభించింది. తెలంగాణ పరిశ్రమలు, సమాచార సాంకేతిక శాఖ, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ మంత్రి కె.టి.రామారావు, తెలంగాణ ఐటి, పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, అట్రియా కన్వర్జెన్స్ టెక్నాలజీస్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాలా మల్లాది తదితర ప్రముఖులు, ఇతర అధికారుల సమక్షంలో ఈ వైఫై హాట్ స్పాట్ సేవలను ప్రారంభించారు.



# మణిరత్నం డ్రీమ్ ప్రాజెక్ట్ నుంచి స్టార్ రైటర్ ఔట్!

స్టార్ మేకర్ మణిరత్నం- సంగీత దిగ్గజం ఏ.ఆర్ రెహమాన్- లెజెండరీ రైటర్ వైరముత్తుల కాంబినేషన్ గురించి సినీ ప్రపంచానికి తెలిసిందే. ఈ ముగ్గురి కాంబినేషన్ లో ఎన్నో చిత్రాలు తెరకెక్కాయి. మణిరత్నం సినిమా వైరముత్తు పాటలకు సాహిత్యం సమకూర్చాలి..రెహమాన్ వాటికి బాణీలు కట్టాయి. ఇలా ఈ ముగ్గురు కి తమిళ సినీ చరిత్రలో ఓ పేజీనే ఉంది. 1992లో విడుదలైన రోజా నుంచి నేటి వరకూ వాళ్ల ముగ్గురి జర్నీ లో ఎన్నో కళాఖండాలు ఆవిష్కరించబడ్డాయి. వెండి తెరపై ఈ త్రయానిది నాలుగు దశాబ్దాల ప్రయాణం. అయితే ఇప్పుడా ముగ్గురి జర్నీకి బ్రేక్ పడింది.మణిరత్నం డ్రీమ్ ప్రాజెక్ట్ పొన్నియన్ సెల్వన్ నుంచి స్టార్ రైటర్ వైరముత్తు కు ఉద్వాసన పలుకుతున్నారు. మణిరత్నం ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ తో కలిసి మణిరత్నం సొంత బ్యానర్ మద్రాస్ టాకీస్ లో భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. మరి వైరముత్తుని ఎందుకు తొలగిస్తున్నట్లు అంటే లైంగిక ఆరోపణలు కారణంగా అతన్ని ప్రాజెక్ట్ నుంచి తప్పిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. గాయని చిన్మయి వైరముత్తుపై చేసిన సంచలన లైంగిక ఆరోపణలు దేశ వ్యాప్తంగా ఎంత సంచలనమయ్యాయో తెలిసిందే. వీటిని వైరముత్తు తిప్పికొట్టే ప్రయత్నం చేసారు. మరి ఇందులో వాస్తవాలు పక్కనబెడితే ఇప్పుడా! స్టార్ రైటర్ పై మాత్రం వేటు పడినట్లే తెలుస్తోంది. వైరముత్తు స్థానంలో ఇళంగో కృష్ణన్ అనే మరో రచయితను తీసుకున్నారు. ఇతనితో మణిరత్నం ఏకంగా ఎనిమిది పాటలు రాయించారు. అలా నాలుగు దశబ్ధాల తర్వాత మణిరత్నం ప్రాజెక్ట్ లో ఓ కొత్త రటర్ వచ్చి చేరారు. ఇది నిజంగా సంగీత ప్రియులకు షాకింగ్ విషయమే. పొన్నియిన్ సెల్వన్ రెండు భాగాలుగా విడుదల కానుంది. మొదటి భాగం 2022 వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ పీరియడ్-డ్రామాలో విక్రమ్ జయం రవి కార్తీ ఐశ్వర్యరాయ్ త్రిష ఐశ్వర్యలక్ష్మి మరియు శరత్ కుమార్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.



# త్రివిక్రమ్‌కు నచ్చితే అంతే..



చాలామంది దర్శకులు టెక్నీషియన్ల విషయంలో పర్టికులర్గా ఉంటారు. తమకు సౌకర్యంగా ఉండేవాళ్లతో మళ్లీ మళ్లీ పని చేస్తుంటారు. ఆర్టిస్టుల విషయంలోనూ అంతే. టాలీవుడ్ టాప్ డైరెక్టర్లలో ఒకడైన త్రివిక్రమ్ శ్రీనివాస్కూ ఇలాంటి అలవాటు ఉంది. కానీ ఆయన కాలానికి తగ్గట్లు అప్డేట్ అవుతుంటారు. వరుసగా కొందరితో కొన్ని సినిమాలు చేస్తాడు కానీ.. తర్వాత సెటప్ అంతా మార్చేస్తుంటారు. ఒక హీరోయిన్తో లేదా సంగీత దర్శకుడితో వరుసగా మూణ్నాలుగు సినిమాలు చేయడం.. ఆ తర్వాత వాళ్లను పక్కన పెట్టి వేరే వాళ్లకు వరుసగా అవకాశాలివ్వడం చేస్తుంటారు. హీరోయిన్లలో ముందుగా ఆయనకు బాగా నచ్చేసి వరుసగా సినిమాలు చేసిన కథానాయిక అంటే సమంతనే. అత్తారింటికి దారేది సన్నాఫ్ సత్యమూర్తి అఆ.. ఇలా ఆమెతో వరుసగా మూడు సినిమాలు చేశాడు త్రివిక్రమ్. అఆలో అయితే హీరో నితిన్ను మించి సామ్ను హైలైట్ చేయడం తెలిసిందే. ఐతే తర్వాత ఆమెకు టాటా చెప్పేసి పూజా హెగ్డే మాయలో పడ్డాడు త్రివిక్రమ్. ఆమెతో తొలిసారి అరవింద సమేత కోసం పని చేశాడు. అందులో ఆమె పనితనం నచ్చి వెంటనే అల వైకుంఠపురములో చిత్రంలో ఛాన్సిచ్చాడు. పూజా మరోసారి ఆకట్టుకుంది. ఇప్పుడు మహేష్ బాబుతో చేయబోయే కొత్త చిత్రానికి కూడా పూజానే కథానాయికగా ఎంచుకున్నాడు మాటల మాంత్రికుడు. ఇక సంగీత దర్శకుల విషయానికి వస్తే.. మొదట్లో కోటి.. ఆపై మణిశర్మతో వరుసగా సినిమాలు చేసిన త్రివిక్రమ్.. తర్వాత వరుసగా దేవితో జట్టు కట్టాడు. ఐతే దేవితో ఉన్నట్లుండి కట్ అయింది. అరవింద సమేత నుంచి తమన్తో ప్రయాణం మొదలుపెట్టాడు. ఆపై వీళ్లిద్దరూ అలవైకుంఠపురములోకు పని చేశారు. ఇప్పుడు మహేష్ బాబు సినిమాకు కూడా తమన్నే ఎంచుకున్నాడు. పూజా తమన్లతో త్రివిక్రమ్కు ఇది హ్యాట్రిక్ మూవీ కావడం విశేషం.

# రాశీతో ఫుల్ స్వింగులో ఉన్న కమర్షియల్ బోయ్



మ్యాకో స్టార్ గోపిచంద్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా పక్కా కమర్షియల్. రాశీఖన్నా కథానాయిక.. 2021 అక్టోబర్ 1 న థియేటర్లలోకి రావాల్సి ఉంది. అయితే కోవిడ్ పరిస్థితుల నేపథ్యంలో ఈ సినిమా ఆలస్యం కానుందని గుసగుసలు వినిపించాయి.యువి క్రియేషన్స్ - జీఏ2 సంస్థలు సంయక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. పక్కా కమర్షియల్ అన్న టైటిల్ కి తగ్గట్టే ప్రతిదీ కమర్షియల్ గా ఆలోచించే యువకుడి కథాంశమిది. భలే భలే మగాడివోయ్... మహానుభావుడు తరహాలోనే కాన్సెప్ట్ బేస్డ్ కామెడీ రొమాంటిక్ ఎంటర్ టైనర్ ఇది. మారుతి మార్క్ నేరేషన్ తో ఆద్యంతం ఫన్ ఎలిమెంట్స్ తో ఆకట్టుకోనుంది.ఇక రాశీ ఖన్నాతో కమర్షియల్ కుర్రాడి రొమాన్స్ కూడా అదే రేంజులో ఉండనుందని తాజాగా లీకైన ఫోటో చెబుతోంది. గోపిచంద్ - రాశీ ఖన్నా జంటపై ఓ పాటను ప్రస్తుతం చిత్రీకరిస్తున్నారు. జానీ మాస్టర్ ఈ పాటకు కొరియోగ్రఫీ అందిస్తున్నారు. ఆ ముగ్గురూ కలిసి ఉన్న ఫోటో తాజాగా వైరల్ గా మారింది. ఆక్సిజన్ చిత్రంలో గోపిచంద్ - రాశీఖన్నా జంటగా నటించిన సంగతి తెలిసిందే. జిల్ చిత్రంలోనూ ఈ జంట కనిపించింది. ప్రస్తుతం పక్కా కమర్సియల్ లో రొమాంటిక్ లవర్స్ గా తెరపై సందడి చేయబోతున్నారు.

# సెట్స్ మీదకు వెళ్లిన మెగా మేనల్లుడి మూడో సినిమా..!



మెగాస్టార్ చిరంజీవి మేనల్లుడు సాయి తేజ్ తమ్ముడు పంజా వైష్ణవ్ తేజ్ 'ఉప్పెన' సినిమాలతో హీరోగా ఇండస్ట్రీలోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. డెబ్యూ హీరోగా సరికొత్త రికార్డులు క్రియేట్ చేసిన వైష్ణవ్.. ఫస్ట్ సినిమాతో బాక్సాఫీస్ వద్ద సుమారు రూ.100 కోట్ల గ్రాస్ రాబట్టాడు. దీంతో తొలి సినిమాతోనే క్రేజీ హీరోగా మారిపోయిన వైష్ణవ్ పెద్ద బ్యానర్ల నుంచి క్రేజీ ఆఫర్స్ అందుకున్నాడు. ఈ క్రమంలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ లో ఓ చిత్రాన్ని మొదలు పెట్టాడు.'అర్జున్ రెడ్డి' చిత్రాన్ని తమిళంలో రీమేక్ చేసి సక్సెస్ అందుకున్న టాలెంటెడ్ డైరెక్టర్ గిరీశయ్య దర్శకత్వంలో వైష్ణవ్ తేజ్ హీరోగా నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ చిత్రాన్ని పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించారు. అయితే కరోనా సెకండ్ వేవ్ పరిస్థితుల తర్వాత సోమవారం ఈ చిత్రానికి సంబంధించిన రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ చేశారు. హైదరాబాద్ లో జరుగుతున్న ఈ షెడ్యూల్ లో ప్రధాన తారాగణం పాల్గొనే కొన్ని కీలక సన్నివేశాల చిత్రీకరణ జరుపనున్నారు.ఇది మెగా మేనల్లుడికి మూడో సినిమా. ఈ మూవీలో వైష్ణవ్ తేజ్ సరసన 'రొమాంటిక్' 'లక్ష్య' ఫేమ్ కేతిక శర్మ హీరోయిన్ గా నటిస్తోంది. బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారు. కాగా ఇప్పటికే పలు చిత్రాలకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వైష్ణవ్ తేజ్.. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తన రెండో చిత్రాన్ని పూర్తి చేశాడు. క్రిష్ బ్యానర్ లో రూపొందుతున్న ఈ చిత్రంలో రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇంకా టైటిల్ ప్రకటించని ఈ చిత్రాన్ని త్వరలోనే విడుదల చేయనున్నారు.ఇకపోతే అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో వైష్ణవ్ తేజ్ తో అక్కినేని నాగార్జున ఓ సినిమా రూపొందించనున్నారు. డెబ్యూ డైరెక్టర్ పృథ్వీ తెరకెక్కించే ఈ చిత్రం హాకీ బ్యాక్ డ్రాప్ లో స్పోర్ట్స్ డ్రామా అని.. వైష్ణవ్ హాకీ ప్లేయర్ గా కనిపిస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ మూవీని త్వరలోనే ప్రారంభించే అవకాశం ఉంది.-

# మహేష్ బాబు ఖాతాలో మరో ఆల్ టైమ్ రికార్డ్..!






సూపర్ స్టార్ మహేష్ బాబు నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ "సర్కారు వారి పాట". దర్శకుడు పరశురామ్ పెట్లా ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నాడు. ఇందులో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తోంది. ఆగష్టు 9న మహేష్ పుట్టినరోజు స్పెషల్ గా 'సూపర్ స్టార్ బర్త్ డే బ్లాస్టర్' పేరుతో 'సర్కారు వారి..' టీజర్ ను చిత్ర నిర్మాతలు రిలీజ్ చేశారు.మైండ్ బ్లోయింగ్ అనిపించేలా ఉన్న ఈ సర్కారు వారి బ్లాస్టర్ అభిమానులనే కాకుండా.. సాధారణ ప్రేక్షకులను కూడా విశేషంగా ఆకట్టుకుంది. ఈ క్రమంలో విడుదలైన టాలీవుడ్ లో అల్ టైం రికార్డ్ క్రియేట్ చేసింది. 24 గంటల్లో 25.7 మిలియన్ వ్యూస్ సాధించి తెలుగులో అత్యధికంగా వీక్షించిన టీజర్స్ జాబితాలో మొదటి స్థానంలో నిలిచింది. 754కె లైక్స్ రాబట్టిన ఈ టీజర్ యాడ్స్ లేకుండా ఇన్ని మిలియన్ల వ్యూస్ దక్కించుకోవడం గమనార్హం.'సర్కారు వారి పాట' బ్లాస్టర్ లో స్టైలిష్ అండ్ ఎనర్జిటిక్ మహేష్ బాబు స్క్రీన్ ప్రెజన్స్ - ట్రేడ్ మార్క్ డైలాగ్ డెలివరీ - అద్భుతమైన కెమెరా పనితనం - అద్భుతమైన యాక్షన్ - బ్యాగ్రౌండ్ మ్యూజిక్ - గార్జియస్ కీర్తి సురేష్ మరియు నిర్మాణ విలువలు సినిమా ప్రేమికులకు నిజమైన విందుగా మార్చాయి. మహేష్ అభిమానుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసిన ఈ టీజర్ సినిమాపై అంచనాలను పెంచేసింది. ఈ క్రమంలో సినిమా విడుదలను తలపించేలా సోషల్ మీడియాలో హంగామా చేశారు."సర్కారు వారి పాట" చిత్రాన్ని 2022 సంక్రాంతి కానుకగా జనవరి 14వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. టీజర్ తోనే ఇది సంక్రాంతి పండుగకు సరైన చిత్రమని తెలిసేలా చేశారు. 'సరిలేరు నీకెవ్వరు' చిత్రంతో గతేడాది సంక్రాంతికి బ్లాక్ బస్టర్ అందుకున్న మహేష్.. ఈసారి ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.మైత్రీ మూవీ మేకర్స్ - జిఎంబి ఎంటర్టైన్మెంట్ మరియు 14 రీల్స్ ప్లస్ సంస్థలు సంయుక్తంగా 'సర్కారు వారి పాట' చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. నవీన్ యెర్నేని - వై.రవిశంకర్ - రామ్ ఆచంట మరియు గోపీచంద్ ఆచంట నిర్మాతలు. మ్యూజిక్ సెన్సేషన్ ఎస్.ఎస్. థమన్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. ఆర్. మది సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com